Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 179 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 21 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## అమెరికా ఆధ్వర్యంలోని కీలక కూటమిలో భారత్ చేరిక




**ఇంటర్నెట్ డెస్క్:** రేర్ ఎర్త్ ఖనిజాల సరఫరా వ్యవస్థల భద్రత, కృత్రిమ మేధ అభివృద్ధి కోసం అమెరికా సారథ్యంలో ప్రారంభమైన ప్యాక్స్ సిలికా కూటమిలో శుక్రవారం భారత్ అధికారికంగా చేరింది. 15 రకాల లాంథనైడ్స్, స్కాండియమ్, యిట్రియమ్ ఖనిజాలను రేర్ ఎర్త్ ఖనిజాలని పిలుస్తారు. సెమీకండక్టర్, కృత్రిమ మేధ రంగాలకు ఈ ఖనిజాలు అత్యంత కీలకం. అధిక ఖర్చుతో కూడుకున్న సంక్లి ష్టమైన ప్రక్రియలతో వీటిని వెలికి తీస్తారు. ఈ ఖనిజాలపై చైనా అధిపత్యాన్ని సవాలు చేసేందుకు అమెరికా ప్యాక్స్ సిలికా కూటమిని ప్రారంభించింది. ప్రస్తుతం జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో భారత్ ఈ కూటమిలో చేరింది. ఈ సందర్భంగా కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి స్పందించారు. భారత ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ రంగాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ రెండు రంగాలకు సంబంధించి పూర్తిస్థాయి వ్యవస్థ దేశంలో అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్యానించారు. ఈ దిశగా ప్యాక్స్ సిలికా కూటమి ఉపకరిస్తుందని చెప్పారు. ఇది యువతకు ఎంతో లాభిస్తుందని అన్నారు. ఇది భారత్, అమెరికా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యమని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వ్యాఖ్యానించారు. ఈ కూటమిలో భారత్ చేరిక ఒక వ్యూహాత్మక అవసరమని కూడా పేర్కొన్నారు. ఖనిజాల ప్రాసెసింగ్ రంగంలో భారత్ మంచి పురోగతి సాధిస్తోందని, ఇక్కడి ఇంజనీరింగ్ నిపుణుల ప్రతిభ అద్భుతమని కొనియాడారు. టెక్నాలజీ రంగంలో భారత్-అమెరికాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇది ఉపకరిస్తుందని అన్నారు. అమెరికాతో పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇచ్చేందుకు భారత్ ప్రయత్నిస్తున్న తరుణంలోనే ప్యాక్స్ సిలికా కూటమిలో చేరడంపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రేర్ ఎర్త్ ఖనిజాల నిల్వలు అత్యధికంగా ఉన్న దేశాల్లో చైనా మొదటి స్థానంలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వీటి వెలికితీత కార్యకలాపాల్లో 90 శాతం చైనాలో జరుగుతున్నాయి.

## క్వాంటం ఎకో సిస్టంతో.. ఏపీకి ప్రపంచ స్థాయిలో గుర్తింపు : సీఎం చంద్రబాబు




**ఢిల్లీ :** డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' రౌండ్ టేబుల్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం) హాజరయ్యారు.

**ఏఐ డేటా హబ్‌గా విశాఖపట్నం..**

వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు.

**ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నాం..**

ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీపీ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అనంతబాబు కేసులో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు బాధితులకు ధైర్యం ఇచ్చాయి : న్యాయవాది ముప్పాళ్ల



**రాజమండ్రి, (రాజధాని వార్తలు):** వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసుపై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ కేసు దర్యాప్తులో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు స్పందించారు. సుబ్రహ్మణ్యం హత్య కేసులో సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఉన్న బడుగు, బలహీన వర్గాలకు మనోధైర్యం ఇచ్చేవిధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని అత్యంత కిరాతకంగా హత్య చేసి, డోర్ డెలివరీ చేశారని న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు ప్రస్తావించారు. వైసీపీ ప్రభుత్వ అండదండలతో అప్పటి పోలీసులు సుబ్రహ్మణ్యం హత్య కేసును నీరుగార్చారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని మృతుడు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు వినతిపత్రం అందజేశారని అన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి సుబ్రహ్మణ్యం కేసులో సిట్ విచారణకు ఆదేశించిందని తెలిపారు. ఆ తర్వాత ట్రైల్ విచారణ ఆపాలని అనంతబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారని అన్నారు. ఈ క్రమంలో అనంతబాబుకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలిందని న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టు బాధిత కుటుంబానికి న్యాయం చేసే విధంగా భరోసా ఇచ్చేలా మాట్లాడిందన్నారు. ఏపీ హైకోర్టు జోక్యం చేసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశించిందని తెలిపారు. ప్రత్యేక న్యాయమూర్తితో విచారణ జరపాలని, నవంబర్ 30వ తేదీలోపు విచారణ పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని అన్నారు. అనంతబాబుకు సహకరించిన అప్పటి పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు డిమాండ్ చేశారు.



## వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు సవాల్‌కు మంత్రి సంధ్యారాణి రియాక్షన్




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ శాసన మండలిలో వైసీపీ సభ్యులు వేంకటేశ్వరుడి ఫొటోలు, ప్లకార్డులతో నిరసనకు దిగడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చెప్పులు, బూట్లతో దేవుడిని అవమానించారంటూ కూటమి సభ్యులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో తాము సభలోకి వెళ్లినట్లు ఒక్క ఫోటో, వీడియో చూపించినా ఎమ్మెల్సీగా రాజీనామా చేస్తానంటూ వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు సవాల్ విసిరారు. ఈ ఛాలెంజ్‌పై వెంటనే స్పందించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి.. వైసీపీ సభ్యులు మండలిలో చెప్పులతో ఉన్న వీడియోను బయటపెట్టారు. ఎమ్మెల్సీగా రాజీనామా చేయాలని మాధవరావును మంత్రి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి ఫోటోలను.. ప్లకార్డుల తరహాలో వాడటం దుర్మార్గమని మండిపడ్డారు. స్వామివారి ఫొటోను ఒకరు తలకిందులుగా పట్టుకున్నారని.. ఇంకొకరు నిరసన అవ్వగానే టేబుల్‌పై పడేశారని విమర్శించారు. దేనికోసం డిమాండ్ చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. వికృత చేష్టలతో స్వామి వారిని అవమానించిన తీరు.. మనసును కలచి వేసేలా ఉందన్నారు. దేవుడి పట్ల భయం - భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన తమ నాయకుడికి సన్మానం చేయాల్సింది పోయి.. నిందిస్తారా అంటూ వైసీపీ నేతలు మైండ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 5 కోట్ల మంది ప్రజలకు జగన్, వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పి తీరాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి డిమాండ్ చేశారు.

## ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి-20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం



**మంగళగిరి, (రాజధాని వార్తలు):** మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్స్‌లో టీ-20 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా... 6 రాష్ట్రాలు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఛత్తీస్‌గడ్) 2 కేంద్రపాలిత ప్రాంతాలు (పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్) కేంద్ర సాయుధ బలగాలకు చెందిన 2 టీములు మొత్తం 10 టీములు టీ-20 క్రికెట్ టోర్నమెంట్‌లో తలపడనున్నాయి.

ఆల్ ఇండియా స్థాయిలో రెండోసారి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్...ఈ నెల 24 వరకు జరగనున్న క్రికెట్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న ఆంధ్రప్రదేశ్ పోలీసు. మూలపాడు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో పోటీలు...ప్రజా భద్రతకు పోలీసులు అహర్నిశలు కష్టపడతారు హోంమంత్రి అనిత...క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలి హోం మంత్రి అనిత...మహిళా పోలీసులకు స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయాలని డీజీపీని కోరుతున్నా హోంమంత్రి... స్నేహపూర్వక వాతావరణంలో స్పోర్ట్స్ మీట్ జరుగుతుంది..

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ...నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసులు స్పోర్ట్స్ మీట్లో పాల్గొనడం అభినందనీయం డీజీపీ హరీష్ కుమార్ గుప్తా...

## అమరావతి రైతుల సమస్యలపై వరసగా త్రి మెన్ కమిటీ సమావేశం



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాజధాని నిర్మాణ ఏర్పాట్లు, సౌకర్యాలపై ఎంఏ & యుడి శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సిఆర్డిఏ కార్యాలయంలో శుక్రవారం రివ్యూ నిర్వహించారు.

పెమ్మసాని కామెంట్స్:

అమరావతి రైతుల సమస్యలపై వరసగా త్రి మెన్ కమిటీ సమావేశంలో చర్చ జరుగుతోంది. వీధి పోటు సమస్యలపై ఉత్తర్వులు వెలుపడ్డాయి. జరీబు భూముల సమస్య మాత్రం మిగిలింది. వచ్చే సమావేశంలో నిర్ణయం తీస్కుని క్యాబినెట్‌లో చర్చిస్తాం. సీఆర్డీఏకి వస్తున్న గ్రీవెన్స్‌పై త్వరలో చర్చ జరుగుతుంది. 1500 ప్లాట్లకు గాను 500 ప్లాట్ల సమస్యలను పరిష్కరించాము. ఇంకా..300 ప్లాట్ల అలాట్మెంట్ జరగాలి. ఇప్పటి వరకు 69 వేల పైగా ప్లాట్లు ఇవ్వాల్సి ఉంటే. కేవలం 7,243 మాత్రమే పెండింగ్ ఉన్నాయి. శ్మశానాలు అన్నిటికీ సీఆర్డీఏ.. స్థలాలు చూపించింది. త్వరలో శ్మశానాలు నిర్మాణం కూడా పూర్తి అవుతాయి. రైతులకు. హెల్త్ కార్డులు సంబంధించి చర్చ జరిగింది. పెన్షన్ల విషయంలో కూడా నిర్ణయం తీసుకున్నాం. కొంతమంది అనర్హులు ఉన్నారు. ఏ బడ్జెట్ నుంచి పెన్షన్ ఇవ్వాలనే అంశం పై దృష్టి పెడుతున్నాం. లోకల్ ఎంప్లాయిమెంట్ పై కూడా దృష్టి పెట్టాము.. స్థానికంగా 15 శాతం మంది మాత్రమే జాబ్ మేళాకు వచ్చారు. మందడం. తుళ్లూరు గ్రామం మధ్యలో నుంచి రోడ్స్ వెళ్ళే క్రమంలో ఇళ్లు కోల్పోయే వారికి. మాస్టర్ ప్లాన్‌కు ఇబ్బందులు లేకుండా స్థలాలను కేటాయిస్తాం. ఇళ్ళు కోల్పోయిన వారికి. స్థలాలు చూపించి నచ్చిన తర్వాత వారు ఇల్లు కట్టుకునే వరకు మద్దతు ఇస్తాం. ఇల్లు కట్టుకునే వరకు ఆర్థిక సహాయం నెలకు ఎంత ఇవ్వాలి అనే అంశం పై కూడా దృష్టి పెడతాం. గ్రీవెన్స్‌లో సమస్యలు ఎంత వరకు పరిష్కారం అయ్యే అంశంపై కూడా చర్చిస్తాం..

మంత్రి నారాయణ కామెంట్స్:

29 వేలకు పైగా రైతులు 69,421 ప్లాట్లు ఉన్నాయి. అందులో 7,273 ప్లాట్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. అందులో కొంతమందికి ఫ్యామిలీ ఇష్యూస్ అలాగే మరికొన్ని సమస్యలు ఉన్నాయి. అలాంటి వారందరికీ రిజిస్ట్రేషన్‌లు చేయించేలా చర్యలు తీసుకుంటున్నాం. లీగల్ అధికారులు కూడా కొన్ని పరిష్కార మార్గాలు తెలిపారు. సర్వే రాళ్లను రెడీ చేయాలని అధికారులకు సూచనలు పక్కాగా ఇచ్చాము. 29 గ్రామాలకు సంబంధించిన డిపిఆర్‌లు సిద్ధం చేశాం. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాము. బరియల్ గ్రౌండ్స్ ఎక్కడ పెట్టినా కొన్ని సమస్యలు తప్పవు. కాబట్టి అందరితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటున్నాం.

# "కేసులకు భయపడం - కాకాణి"

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని సాయిరామ్ నగర్ తమ నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. మాజీ మంత్రి కాకాణితో దాగుడు మూతలు ఆడుతున్న పోలీసులు... ఈరోజు ఉదయం 10:00 గంటలకు మేమే మీ ఇంటి వద్దకు వచ్చి విచారిస్తామన్న పోలీసుల కోసం, మధ్యాహ్నం 12 గంటల వరకు ఎదురు చూసిన కాకాణి... పలు కార్యక్రమాలు వాయిదా వేసుకుని పోలీసుల కోసం తమ నివాసంలో నిరీక్షించిన కాకాణి... తన పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో విసుగు చెందిన కాకాణి... మాజీ మంత్రిగా చేసిన వ్యక్తిపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు - కాకాణి... కూటమి నాయకులకు వత్తాసు పలుకుతూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం... జిల్లాలో పోలీసులు ఉండేది ప్రజల రక్షణకా.. లేకా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి వేధించేందుకా? ఎక్కడో పట్టణాలకే పరిమితమైన గంజాయి కూటమి పాలనలో జిల్లాలు, గ్రామాలకు పాకింది... రాష్ట్రంలో శాంతిభద్రలు క్షీణించాయి, ఎక్కడ చూసినా, దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలు, అక్రమ కేసులు... కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజితమ్మ, ఇటీవల మృతి చెందిన మైనర్ బాలిక కుటుంబానికి అండగా నిలిచి, ఎక్స్ వేదికగా, మీడియా ద్వారా ప్రశ్నిస్తే నోటీసులు ఇచ్చారు... మా పై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటాం... గుమళ్ళ దిబ్బలో మైనర్ బాలిక అఘాయిత్యానికి గురై,





మృతి చెందిన ఘటనలో బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేసినందుకే నా పై అక్రమంగా కేసు నమోదు చేశారు...మైనర్ బాలిక కుటుంబాన్ని పరామర్శించామని అక్రమంగా కేసు నమోదు చేసి, ఫిబ్రవరి 14వ తేదీ విచారణకు రావాలని పోలీసులు కోరారు, నేను విచారణకు వెళ్లే సమయానికి మా ఇంటి వద్దకు వచ్చి బందోబస్తు మరియు ఇతర కారణాల వల్ల ఇప్పుడు మీరు రావద్దని 19వ తారీకు మేమే మీ ఇంటికి వస్తామని పోలీసులు తెలిపారు... చట్టాన్ని గౌరవించే పౌరుడిగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలు వరకు ఇంటి వద్దనే పోలీసుల కోసం ఎదురు చూశా, విచారణకు వస్తారో, రారో కూడా సమాధానం చెప్పలేదు..ఎన్నో వ్యక్తిగత మరియు సామాజిక బాధ్యతలు ఉన్నప్పటికీ, చట్టంపై గౌరవంతో వీటన్నింటినీ పక్కన పెట్టి విచారణ కోసం సమయం కేటాయించా... పోలీసులు నా పట్ల, మా కుటుంబ సభ్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరికాదు... మాజీ మంత్రిగా చేసిన వ్యక్తి పట్ల పోలీసులు అనుసరిస్తున్న విధానాలు సరికాదు... నేను ఏం తప్పు చేశానని విచారణ పేరిట వేధింపులకు గురిచేస్తున్నారు" కేవలం నన్ను నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం... రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు ఉన్నా, పోలీసులు రాజకీయ నాయకులపై కేసులు పెట్టడంపైనే దృష్టి సారిస్తున్నారు... మైనర్ బాలిక కుటుంబ సభ్యుల వివరాలు నేను ఎక్కడా బహిర్గతం చెయ్యలేదు... మైనర్ బాలికతో బలవంతంగా విష ద్రావణం తాగించారని ఎఫ్ఐఆర్ లోనే నమోదు చేసి ఉంది... కోవూరు, నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ లో తన బిడ్డకు సరైన వైద్యం అందలేదని బాలిక తండ్రే స్పష్టంగా తెలిపాడు...మేము బాలిక కుటుంబాన్ని పరామర్శించి వారి నివాసానికి దూరంగా వచ్చి గంజాయి మత్తులో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు అని మాట్లాడాం... మైనర్ బాలిక కుటుంబాన్ని, కోవూరు శాసన సభ్యురాలు, వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ పరామర్శించి వారు ఇంట్లోనే గంజాయి వల్లే జరిగిందని వ్యాఖ్యలు చేశారు ... నేను బాలిక ఇంటికి దూరంగా వచ్చి వ్యాఖ్యలు చేశాను, మరి నా ఒక్కడికే ఎందుకు నోటీసులు, వారికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదు ?... నాతో పాటు నా కుమార్తె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజితమ్మ ట్విట్టర్లో.. మీడియా సమావేశంలో ప్రశ్నించినందుకు పోలీసులు వాట్సాప్ ద్వారా నోటీసులు పంపించారు...బాలిక కుటుంబ సభ్యులే పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు, ఆసుపత్రిలో వైద్యం అందించలేదు, అందువల్లే నా బిడ్డ చనిపోయిందని స్పష్టంగా తెలిపారు... మాకు పోక్సో చట్టంపై అవగాహన ఉంది, పోక్సో చట్టం ఉల్లంఘించిన అధికార పార్టీ నాయకులపై కేసులు పెట్టకుండా, ఫోక్సో చట్టం ఉల్లంగించకున్నా మా మీద కేసులు నమోదు చేశారు... అక్రమార్కుల మీద నిఘా పెట్టకుండా.. వైయస్సార్సీపీ నేతలపై కేసుల పెట్టేందుకే పోలీసులు పని చేస్తున్నారు...చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపలే గంజాయి లేకుండా పూర్తి స్థాయిలో నిర్మూలిస్తానని ప్రకటించాడు...కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు 20 నెలలు అవుతున్నా గంజాయిని అరికట్టలేక పోతున్నారు, గ్రామాలల్లో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా గంజాయి దొరుకుతుంది... కూటమి పాలన దుష్ట సంస్కృతికి తెర తీస్తుంది... అక్రమాలపై ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టి వేధించడం తప్ప, అభివృద్ధి సంక్షేమాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించడం లేదు... ప్రజలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు...కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడితే వెనక్కి తగ్గేది లేదు... మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ప్రజల పక్షాన నిలబడి, కూటమి పాలకులు చేస్తున్న అవినీతి, అక్రమాలు, దోపిడీ, దౌర్జన్యాలపై నిత్యం ప్రశ్నిస్తూ, పోరాడుతూనే ఉంటాం...అక్రమ కేసులకు భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు, రాజీలేని పోరాటం చేస్తా.

# కష్టపడిన సంపద చిన్న క్లిక్‌తో మాయమవుతోంది

**- సైబర్ క్రైం సమస్య తీవ్రతను సభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ - సైబర్ మోసాలు.. సమాజ భద్రతకు అతిపెద్ద సవాల్ - చిన్నతనంలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలి - సైబర్ నేరాలపై శిక్షలు కఠినంగా అమలు చేయాలి - ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన హోం మంత్రి అనిత - సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం - పాఠశాల స్థాయిలో అవగాహన పెంచేలా కృషి చేస్తున్నాం**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నేటి టెక్ యుగంలో సైబర్ క్రైం అనేది ఒక వ్యక్తి సమస్యలా కాకుండా సమాజ భద్రతకు పెను సవాల్‌గా మారిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సైబర్ క్రైం అంశంపై గురువారం ఆమె అసెంబ్లీలో మాట్లాడారు. డిజిటల్ లావాదేవీలు పెరిగిన కొద్దీ, డిజిటల్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజల అమాయకత్వాన్నే ఆయుధంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పార్ట్‌టైమ్ జాబ్స్, ట్రేడింగ్, మ్యాట్రిమోని పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన చెందారు. న్యూ, ఖజ పేరుతో మోసాలు, సోషల్ మీడియా అకౌంట్ల హ్యాకింగ్, ఫేక్ జాబ్, లాటరీ, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లు, "డిజిటల్ అరెస్ట్" పేరుతో బెదిరింపులు.. బాధిత కుటుంబాలకు జీవితాంతం మరిచిపోలేని గాయాలుగా మారుతున్నాయన్నారు. కష్టపడి సంపాదించిన డబ్బు నిమిషాల్లో మాయమవుతోందని చెప్పారు. ఉదాహరణకు కోవూరుకు చెందిన ఒక మహిళకు కేవైసీ పేరుతో వచ్చిన లింక్ క్లిక్ చేసి 2 లక్షలు పోగొట్టుకున్న విషయాన్ని ఆమె సభలో ప్రస్తావించారు. సైబర్ క్రైం కంట్రోల్‌కు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. 24/7 కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ సెల్‌లను బలోపేతం చేయాలని, ఫిర్యాదు చేసిన వెంటనే ఫాస్ట్ ట్రాక్ యాక్షన్ సిస్టమ్ ఉండాలన్నారు. బ్యాంకులు, టెలికాం కంపెనీలతో స్ట్రాంగ్ కోఆర్డినేషన్, సైబర్ నేరాలపై కఠిన శిక్షలు ఉండాలన్నారు. అలాగే ప్రజలు కూడా ఎవరికీ OTP, PIN, బ్యాంక్ వివరాలు చెప్పకూడదని, అనుమానాస్పద లింకులపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దన్నారు. మోసం జరిగితే ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, డిజిటల్ ఇండియా బలంగా ఉండాలంటే, సైబర్ భద్రత ఇంకా బలంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్‌పై పోరాటం అంటే కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రభుత్వ విధానం, వ్యవస్థ, ప్రజల అవగాహన మూడు కలిసి నడవాల్సిన అవసరాన్ని ఆమె వెల్లడించారు.

**హోం మంత్రి అనిత స్పందన..**

అనంతరం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. కంటికి కనిపించని శత్రువులా సైబర్ క్రైం జరుగుతోందని, ఇందులో మోసపోతున్న అనేక మంది చదువుకున్న, ఉన్నత స్థితిలో ఉన్నవారేనని ఆమె పేర్కొన్నారు. గ్రామాలకు కూడా ఈ ధోరణి పెరుగుతోందన్నారు. 10వ తరగతికే ఉద్యోగాలు అంటూ మయన్మార్, థాయ్‌ల్యాండ్, ఇతర దేశాలకు పంపిస్తామంటూ మోసాలు చేస్తున్నారని అన్నారు. ఇటీవల ఏపీకి చెందిన 110 మందిని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో రక్షించామన్నారు. సైబర్ క్రైంపై అవగాహన చాలా అవసరమని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం వచ్చిన తర్వాత 1596 అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. 1930 అనే ఒక హెల్ప్ లైన్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రజల్లో డిజిటల్ అరెస్టుల పేరుతో ఒక భయం ఏర్పడుతోందని, అమ్మాయిలను కూడా ఎరగా వాడుతున్నారని అన్నారు. బిజినెస్ టిప్స్ అనే పేరుతో డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రతి జిల్లాలో సైబర్ సెల్ ఏర్పాటు చేశారన్నారు. 26 జిల్లాల్లో సైబర్ పోలీస్ స్టేషన్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటు అయిందని, ఇప్పటికే రెండు సమావేశాలు పూర్తయ్యాయని, తప్పకుండా సైబర్ నేరాలను కట్టడి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే పోలీసు సిబ్బందిలో కూడా సైబర్ మోసాలపై ప్రత్యేక ట్రైనింగ్ ఇవ్వాల్సి ఉందన్నారు. పక్కా ప్రణాళికతో దీనిపై ముందుకు సాగుతున్నామని చెప్పారు.

# ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పీఏ అని చెబుతున్న నకిలీ పీఏ అరెస్టు

**- నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు**

**- ప్రజలు ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి**

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పీఏ అంటూ బెదిరింపులకు దిగిన నకిలీ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు గురువారం నెల్లూరు 4వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. వివరాల మేరకు.. తిరుపతికి చెందిన నదీమ్ అనే వ్యక్తి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పీఏ అంటూ జమ్మలమడుగుకు చెందిన గొల్ల నరేష్ అనే వ్యక్తికి పలుమార్లు ఫోన్ చేసి డబ్బుల కోసం బెదిరించారు. దాంతో నరేష్ నెల్లూరు ఎంపీ కార్యాలయానికి సమాచారం అందించగా.. కార్యాలయ సిబ్బంది 4వ పట్టణ పోలీసులకు కంప్లైంట్ చేశారు. దాంతో విచారించిన పోలీసులు.. తిరుపతికి చెందిన నదీమ్‌ను గుర్తించి అరెస్టు చేశారు. ఎంపీ పీఏ అంటూ పలువురిని బెదిరించినట్లు గుర్తించారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. నిందితుడికి తప్పకుండా తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నారు.

**ముఖ్య గమనిక:**

ప్రజలు ఇలాంటి వారిపై అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం. పీఏ అంటూ ఎవరైనా ఇలాంటి బెదిరింపు కార్యక్రమాలకు, అక్రమాలకు పాల్పడితే వెంటనే నెల్లూరులోని విపిఆర్ కార్యాలయంలో తెలియజేయాలని కోరుకుంటున్నాం.

# ప్రియదర్శిని పార్కుకు "పెంచ్" నేషనల్ పార్క్‌గా ప్రకటన





మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దులో సాత్పురా శ్రేణి యొక్క దక్షిణ పర్వత ప్రాంతాలలో దాదాపు 757.90 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. దీనిని 1983లో టైగర్ రిజర్వ్ పథకం కింద రక్షిత ప్రాంతంగా ప్రకటించారు. తరువాత, 1992లో దీనిని "ఇందిర ప్రియదర్శిని పెంచ్ నేషనల్ పార్క్" (లేదా "మోగ్లి పెంచ్")గా ప్రకటించారు. "పెంచ్" నేషనల్ పార్క్ అనే పేరు పెంచ్ నది పేరు నుండి వచ్చింది. ఈ నది చింద్వారా జిల్లా మరియు సియోని జిల్లా మధ్య ప్రవహిస్తుంది. సర్ విలియం హెన్రీ స్లీమాన్ రాసిన గమనికల ఆధారంగా, రుడ్యార్డ్ కిప్లింగ్ తన ప్రసిద్ధ పుస్తకం ది జంగిల్ బుక్ రాశాడు. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన రచన. దీనిలోని "మోగ్లి" పాత్ర చాలా ప్రజాదరణ పొందింది. నిజానికి, జంగిల్ బుక్ కథకు ఆధారమైన సంఘటనలు ఉన్నాయని చెబుతారు. ఈ సంఘటనలు 1831లో సియోని జిల్లాలోని "సాన్ పాని" అనే గ్రామంలో జరిగినట్లు భావిస్తున్నారు.

ఈ పుస్తకంలోని కొన్ని సంఘటనలు కన్హివాడ గ్రామం మరియు సియోని కొండలలో జరిగినట్లు చెబుతారు, ఆ సమయంలో మోగ్లీ సియోనిలోని వైన్గంగా నదిలో తిరుగుతూ షేర్ ఖాన్ను చంపాడు.

**మోగ్లీ**

"మోగ్లీ" అనే పేరు పిల్లలకు బాగా సుపరిచితం. నేటికీ, అనేక సినిమాలు మరియు డాక్యుమెంటరీలు విడుదలయ్యాయి మరియు ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందాయి. "షేర్ ఖాన్" అనే పులి నుండి తన కుటుంబాన్ని రక్షించేటప్పుడు మోగ్లీ తన చిన్నతనం లోనే తన తండ్రిని కోల్పోతాడు. తరువాత, అతను అడవిలోకి వెళ్లి జంతువులతో జీవించడం ప్రారంభిస్తాడు. అతను వాటితో స్నేహం పెంచుకుంటాడు మరియు అడవి చట్టాలు మరియు జీవన విధానాన్ని నేర్చుకుంటాడు. ముఖ్యంగా బగీరా మరియు బాలూ అతనికి మార్గనిర్దేశం చేస్తారు. తరువాత, షేర్ ఖాన్ మోగ్లీని చంపడానికి ప్రయత్నిస్తాడు. తన తండ్రిని చంపింది షేర్ ఖాన్ అని తెలుసుకున్న మోగ్లీ, అందరి సహాయంతో షేర్ ఖాన్ను ఓడించాడు. ఈ కథ లోతైన భావోద్వేగాలు మరియు ఆసక్తికరమైన వాస్తవాలతో నిండి ఉంది.



**జంతువులు మరియు సహజ వనరులు**

బెంచ్ నేషనల్ పార్క్ వివిధ రకాల జంతువులకు నిలయం, వాటిలో పులులు మాత్రమే కాకుండా చిటల్ జింక, చిరుతపులి, అడవి పంది, భారతీయ బైసన్ (గౌర్), సాంబార్ జింక, నీల్గై, తోడేలు, అడవి కుక్క, హైనా, సింగర, పార్క్ జింక, నెమలి, వివిధ పక్షులు, కోతులు మొదలైనవి ఉన్నాయి. ఈ ప్రాంతం పచ్చని అడవులు మరియు అరుదైన మూలికలు మరియు సాంప్ర దాయ చెట్లతో సమృద్ధిగా ఉంటుంది. జంతు మరియు ప్రకృతి ప్రేమికులు ఈ అందమైన దృశ్యాలను వీక్షించడానికి జీపులలో ఉదయం మరియు సాయంత్రం సఫారీలను తీసుకోవచ్చు. ఇది మరపురాని అనుభవం అవుతుంది.

**ఎలా చేరుకోవాలి:**

విమాన మార్గం: సమీప విమానాశ్రయం నాగ్పూర్ (92 కి.మీ దూరంలో), రోడ్డు మార్గంలో దాదాపు రెండు గంటలు. జబల్పూర్ విమానాశ్రయం 200 కి.మీ దూరంలో ఉంది.

రైలు మార్గం: నాగ్పూర్ జంక్షన్ సమీప రైల్వే స్టేషన్. జబల్పూర్ మరొక ప్రధాన రైలు కేంద్రం (NH 7 వెంట సుఖ్తారా గ్రామానికి 165 కి.మీ).

రోడ్డు మార్గం: నాగ్పూర్-జబల్పూర్ హైవేపై ఉంది. చింద్వారా 120 కి.మీ మరియు సియోని పార్క్ నుండి 60 కి.మీ దూరంలో ఉంది.

సందర్శించడానికి ఉత్తమ సమయం: వేసవి కాలం అనువైనది ఎందుకంటే జంతువులు నీటి కోసం నీటి గుంటల దగ్గర గుమిగూడతాయి.

# ఆదాయ సర్వే నమోదు వేగవంతం చేయాలి : డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాసరావు

**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, మండల కేంద్రం కరప, నడకుదురు గ్రామాల్లో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జి. శ్రీనివాసరావు గురువారం పర్యటించారు. డ్వాక్రా సంఘాల సభ్యుల నివాసాలకు స్వయంగా వెళ్లి యాప్ ద్వారా జరుగుతున్న ఆదాయ సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అర్హులైన ప్రతి సభ్యుడి వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. నమోదు ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కరప బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖను సందర్శించి డిప్యూటీ రీజినల్ మేనేజర్‌తో సమావేశమయ్యారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని, సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సభ్యుల ఖాతాల వివరాల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# "యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం – కాకాణి"






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం, నావూరుపల్లిలో పర్యటించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు "కాకాణి గోవర్ధన్ రెడ్డి. రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కాకాణి మడిపాటు. కూటమి పాలనలో ప్రజా ప్రతినిధులు దోపిడీలకు పాల్పడడం తప్ప, ప్రజల గురించి పట్టించుకునే సమయం లేదు. సోమిరెడ్డి శివరాత్రి నాడు కాకుటూరు శివాలయం భూములు తాను అమ్మలేదని చెప్పి తెలివిగా తప్పించుకో చూశాడని, కానీ శివాలయం భూములు ఆక్రమించుకుని లేఅవుట్ వేసిన యజమాని దగ్గర తాను ముడుపులు తీసుకోలేదని, శివరాత్రి నాడే ప్రకటించాలని డిమాండ్ చేసినా తోకముడిచి పారిపోయాడని ఎద్దేవా చేసిన కాకాణి. సర్వేపల్లి నియోజకవర్గంలో దోపిడిలు, దుర్మార్గాలు, అవినీతి, అక్రమాలు తప్ప అభివృద్ధి, సంక్షేమం, ఊసే లేదు. సోమిరెడ్డి హయాంలో సర్వేపల్లిలో సర్వం దోపిడికి గురైంది. ఇసుక, గ్రావెల్, మట్టి, బూడిద, దోచుకోవడంతోపాటు లేఔట్ల యజమానులు దగ్గర డబ్బులు గుంజడం, ఉద్యోగుల బదిలీలకు డబ్బులు వసూలు చేయడం, పంచాయతీల పేరిట సొమ్ములు వసూలు చేయడం, పనులు చేయకుండానే ఇరిగేషన్‌లో దొంగ బిల్లు చేసుకోవడం లాంటివి తప్ప, ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఇష్టపడటం లేదు. నావురుపల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్కిన వెంకటేశ్వర్లు నాయుడు కుమారుడు అవినాష్ రావు, ముందస్తు వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న కాకాణి. కూటమి పాలనలో రైతులు యూరియా కోసం క్యూలు కట్టి రాత్రింబవళ్లు నిలబడి తీవ్ర అవస్థల పాలవుతున్నా, ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దారుణం. రైతులను ఆదుకోవడంలో, సకాలంలో యూరియా అందించడంలో, కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. గ్రామాలలో పర్యటిస్తుంటే రైతులు తమ గోడు వెళ్ళబోసుకుంటూ, తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. రైతులకు సాగునీరు కూడా అందించలేక పొదలకూరు మండలంలో ఆరు గ్రామాలలో పంటలు ఎండబెట్టుకునే దుస్థితి ఏర్పడింది. సోమిరెడ్డి ఇరిగేషన్ పనుల పేరిట దొంగ బిల్లులు దోచుకోవడం తప్ప, రైతులకు సాగునీరు అందించాలన్న ఆలోచన లేదు. శివరాత్రి రోజు సోమిరెడ్డి కాకుటూరు శివాలయం భూములు తాను కోటి రూపాయలు తీసుకొని అమ్మినట్టు వచ్చిన వార్తలలో వాస్తవం లేదంటూ ప్రకటన చేసి, తెలివిగా తప్పించుకునే ప్రయత్నం చేశాడు... శివరాత్రి నాడే సోమిరెడ్డికి తాను కాకుటూరు శివాలయం భూములు, ఆక్రమించి లేఔట్ వేసిన యజమాని దగ్గర నుండి డబ్బులు ముట్ట లేదని, శివుని ముందు చెప్పాలని డిమాండ్ చేయడంతో పత్తా లేకుండా తోకముడిచి పారిపోయాడు... సోమిరెడ్డి పుణ్యమా అని ప్రభుత్వ ఆస్తులు, దేవుడు ఆస్తులు, రైల్వే ఆస్తులు, అటవీ భూములు ,చివరకు ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూములలోని సంపద కూడా దోపిడీకి గురవుతుంది...గొలగమూడి దగ్గర సంత పేరిట గోవదను ప్రోత్సహిస్తూ, ప్రతినెల లక్షలాది రూపాయలు దండుకుంటూ తీవ్రమైన పాపానికి ఒడిగడుతున్నాడు... విరువూరు, సూరయపాలెం రీచ్‌లలో నిత్యం తన ఇసుక దందాను కొనసాగిస్తున్నాడు... సోమిరెడ్డి ముఠా ఎక్కడపడితే అక్కడ గ్రావెల్, మట్టి, తవ్వి తరలించి కోట్లాది రూపాయలు జేబులో వేసుకుంటున్నారు. ఏపీ జెన్కో నుండి ప్రతినిత్యం బూడిద తరలింపు వ్యాపారం చేస్తూ, కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నాడు... ఉద్యోగుల బదిలీలు, నియామకాలు, పేరిట సోమిరెడ్డి కార్యాలయం, వసూళ్లలో రికార్డ్ సృష్టిస్తుంది... ప్రతి పనికి సోమిరెడ్డి లెక్క కట్టి డబ్బులు వసూలు చేయడం తప్ప, సర్వేపల్లి ప్రజల గురించి ఆలోచన చేసే స్థితిలో లేడు... సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు సోమిరెడ్డిని ఎందుకు గెలిపించామా, చంద్రబాబును ఎందుకు ముఖ్యమంత్రిని చేసుకున్నామా అని, ప్రతి నిత్యం విలపిస్తున్నారు...రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొక్కుబడిగా తెరవడం కాకుండా, ధాన్యం సేకరణలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించి, రైతులను ఆదుకోవాలి... గ్రామాలలో రైతులు జగనన్న పాలనలో తాము పొందిన లబ్ధిని గుర్తు చేసుకుంటూ, చంద్రబాబు దగా హామీలకు మోసపోయామని తీవ్రంగా కుమిలిపోతున్నారు... చంద్రబాబు 20 నెలల పాలనలో తాము అన్ని విధాల నష్టపోయామని, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని రైతులు దృఢ నిశ్చయంతో ఉన్నారు.. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలన కోసం మరలా తిరిగి ఎదురుచూస్తున్నారు... జగన్మోహన్ రెడ్డి తాను ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి అమలు చేశాడని, చంద్రబాబు మోసపు మాటలతో కాలయాపన చేయడం తప్ప హామీలు అమలు చేయలేదని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నారు... అధికారం లేకపోయినా, ప్రతిపక్షంలో ఉన్నా, ఎల్లవేళలా ప్రజల పక్షాన నిలిచి రైతుల శ్రేయస్సు కోసం, ప్రజల సంక్షేమం కోసం, ప్రాంతాల అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తాం.

# ఆప్కో చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించే దిశగా అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన 12 స్టాళ్లను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సందర్శించారు. గురువారం స్పీకర్ అయ్యన్నపాత్రులు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తదితరులు, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి స్టాళ్లను సందర్శించిన ఆమె.. ఈ సందర్భంగా వస్త్రాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేసి వస్త్రాలు కొనుగోలు చేశారు. చేనేత వస్త్రాలకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రాచుర్యం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

చేనేత వస్త్రాలు కొనుగోలు చేయడం ద్వారా, నేతన్న లకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ప్రజలంతా వారంలో ఒక రోజు చేనేత దుస్తులు ధరించడం ద్వారా సంప్రదాయమైన చేనేత వృత్తికి వెన్నుదన్నుగా నిలిచేవారవుతారని చెప్పారు.

# రిపోర్టర్ తలారి నాగరాజుకు ఆర్థిక సహాయం



## - వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఓజిలి మండలం చిలమానుచేను గ్రామానికి చెందిన తలారి నాగరాజు గూడూరు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నాడు. అతనికి మధుమేహం ఎక్కువ కావడంతో కిడ్నీలు పాడయ్యాయి. అంతే కాకుండా కంటి చూపు కూడ తగ్గింది. నిరుపేద కుటుంబ కావడంతో సరైన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో నాగరాజు కుటుంబం ఉంది. ఈ నేపద్యంలో భాగంగా గూడూరుకు చెందిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పలువురు స్పందించారు. రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు 15 వేలు, పెన్వర్ కంపెనీ డైరెక్టర్ గంటా మధు క్రిష్ణ మరో 15 వేల రూపాయలను అందజేశారు.

30 వేల రూపాయల నగదును చిలమానుచేను గ్రామంలో ఉంటున్న నాగరాజు కుటుంబానికి గురువారం అందజేశారు. దాతలు స్పందించి నాగరాజు వైద్యానికి సాయం అందించాలని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆల్తాఫ్, అనీల్, రఘు, సతీష్, మస్తాన్ తదితరులు కోరారు.

# నెల్లూరు డిఇఓని కలిసిన ఎంటీఏ నాయకులు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** టీచర్లకు సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు మహాజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు నెల్లూరు డీఈఓ డా.బాలాజీరావుని కలవడం జరిగింది. మార్చి నెలలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, మార్చిలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలను పక్క మండలాలలో కాకుండా అదే మండలంలో వేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే వేసవి సెలవులలో జరగబోయే స్కూల్ అసిస్టెంట్, హెడ్ మాస్టర్ ప్రమోషన్‌లలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ, రోస్టర్‌లలో ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని మరియు సీనియారిటీ లిస్టులను సబ్జెక్ట్ ప్రకారం ఎస్సీ ఉపకులాల (ఎస్సి గ్రూప్ 1, 2, 3) వారీగా బహిర్గతపరచాలని కోరడమైనది. ఇప్పటికే ఎస్సి గ్రూప్ 3 (మాల) నందు ప్రమోషన్‌లలో అడిక్వెసీని చేరుకున్నారని తెలపడం జరిగింది. అలాగే ప్రమోషన్‌లలో ఎస్సి గ్రూప్ 1 అభ్యర్థులు అందుబాటులో లేకుంటే ఆయా పోస్టులని ఎస్సి గ్రూప్ 2 (మాదిగ) అభ్యర్థులచే భర్తీ చేయాలని గౌరవ డీఈఓని కోరడం జరిగింది. డిఇఓని కలిసిన వారిలో మీూ రాష్ట్ర అధ్యక్షులు డా.మస్తాన్ మాదిగ చేమూరు, ప్రధాన కార్యదర్శి దూడల పెంచలయ్య, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పందల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డితో సమీర్ ఖాన్ భేటీ

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డితో ముస్లిం మత పెద్దలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సమీర్ ఖాన్ విజయవాడలో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను అందజేశారు. అనంతరం రంజాన్ తోఫాను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మౌలానా సోహెబ్, మౌలానా ఖలీల్ అహ్మద్, 43వ డివిజన్ యువనేత ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏర్పేడు కాశీ విశ్వేశ్వర ఆలయంలో వైభవంగా కళ్యాణోత్సవం


## - నల్లపాల్యం శివయ్య ఆధ్వర్యంలో అన్నదానం



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** మండల కేంద్రమైన ఏర్పేడులోని గుంట కట్ట వద్ద వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో గురువారం కళ్యాణోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

**ఘనంగా అన్నదానం**

కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పేడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, శివ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్. ప్రసన్నల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఉత్తరక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య

**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** మండలంలోని మమ్మారెడ్డి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టి చెంగయ్య ఉత్తర క్రియలలో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీ వయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పాల్గొని చెంగయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న చంగయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి బాలు చెంబేడు సర్పంచ్ ధర్మయ్య. గురవయ్య పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రెక్కలు విరిగిన విద్యార్థి విప్లవాలు

నిన్న బంగ్లాదేశ్‌లో, మొన్న మయన్మార్‌లో ముగిసిన, మరో పక్షం రోజుల్లో నేపాల్‌లో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికలు దక్షిణాసియా రాజకీయ మనఃస్థితిని నిర్దేశిస్తున్నాయి. ఈ మూడు పార్లమెంటరీ ఎన్నికలు కేవలం ప్రజాస్వామిక పరివర్తనలు మాత్రమే కాదు, అవి విద్యార్థుల తిరుగుబాటుతో సుదీర్ఘంగా కొనసాగిన రాజకీయ అల్లకల్లోల పరిస్థితుల నుంచి పర్యవసించిన చరిత్రాత్మక సంఘటనలు. బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ ఛాత్ర శిబిర్, జాతీయోబాదీ ఛాత్రదళ్ నాయకత్వంలో యువజనులు షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన తిరుగుబాటులో యువనేతలు నహీద్ ఇస్లాం, సర్జిస్ ఆలం కీలకపాత్ర వహించారు. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వాన్ని శాసనోల్లంఘన ఉద్యమం ద్వారా ప్రతిఘటించడంలో విశ్వవిద్యాలయ విద్యార్థులు అగ్రగాములుగా నిలబడ్డారు. ప్రజాస్వామ్య అనుకూల శక్తులు అయిన నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీతోను, నేషనల్ యూనిటీ గవర్నమెంట్ లోని ప్రజాస్వామ్యవాదులతోను విద్యార్థులు కలసికట్టుగా, 2021లో కుట్రతో అధికారాన్ని కైవసం చేసుకున్న సైనికాధికారులను తీవ్రంగా వ్యతిరేకించారు. నేపాల్‌లో ఉవ్వెత్తున ఎగసిన జెన్-జీ యువజనుల నిరసనలు ప్రభుత్వ వ్యవస్థలోను, సమాజంలోను పెచ్చరిల్లిపోయిన అవినీతిని ప్రతిఘటించి, నిర్మూలించడమే లక్ష్యంగా జరిగాయి. 2008 అనంతరం నేపాల్ రాజకీయాలలో చరిత్ర తిరస్కృతికి గురైన రాజరిక కాలం నాటి కులీన వర్గాలే మళ్లీ పెత్తందారులు కావడాన్ని జెన్-జీ తరం సహించలేకపోయింది. నేపాల్ చరిత్రాత్మక ఉద్యమాల (1990 జన్ ఆందోళన్, 2006 పీపుల్స్ మూవ్‌మెంట్ మొదలైనవి) వలే కాకుండా జెన్-జీ యువజనుల సమీకరణ చాలా నిష్పాక్షికంగా జరిగింది. సామాజిక మాధ్యమాల ద్వారా అపూర్వరీతిలో జెన్-జీ నిరసనకారుల మధ్య సమన్వయం సాధ్యమయింది. రాబోయే ఎన్నికలలో సంప్రదాయ రాజకీయవర్గాలను వ్యతిరేకిస్తున్న శక్తులను పటిష్ఠపరచడంలో యువ ఉద్యమకారులు తీవ్ర కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా 2022లో ఖాట్మండ్ మేయర్ పదవికి ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి బాలెన్ షాకు పూర్తి మద్దతునిస్తున్నారు. సంప్రదాయేతర రాజకీయ శక్తుల వైపు జెన్-జీ మొగ్గు చూపుతోందనడానికి ఇది స్పష్టమైన తార్కాణం. అయితే నేపాల్‌లో జెన్-జీ నిరసనకారులు దేశవ్యాప్త యువజన పార్టీగా సంఘటితం కాలేదు. ఈ మూడు దేశాల- బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్‌లోను యువజనుల నిరసనలు, ఉద్యమాల తరువాతనే ఎన్నికలు జరగడం గమనార్హం. రాజకీయ మార్పులను సాధించడంలో విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతను అది ధ్రువీకరిస్తోంది. ఈ విద్యార్థి ఉద్యమాలు ప్రభుత్వాలను కూల్చివేయడంలో విజయవంతమవుతున్నాయి, సందేహం లేదు. కొత్త పాలకులను ఎన్నుకునేందుకు ఎన్నికల నిర్వహణను అనివార్యం చేయగలుగుతున్నాయి. తీరా ఎన్నికల అనంతరం అధికార వ్యవస్థలను కైవసం చేసుకుంటున్నది మాత్రం సువ్యవస్థిత పార్టీలు, సంప్రదాయ రాజకీయ శక్తులే కావడం విస్మరించలేని వాస్తవం. విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతకు, వాటి రాజకీయ లక్ష్యాల సాధనకు మధ్య ఉన్న అంతరానికి నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సీపీ) ఒక తాజా ఉదాహరణ. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల తిరుగుబాటు నుంచి ప్రభవించిన ఈ పార్టీ కన్వీనర్ నహీద్ ఇస్లాం ఇటీవలి పార్లమెంటరీ ఎన్నికలలో ఢాకా నుంచి విజయం సాధించారు. ఢాకాతో పాటు కేవలం అయిదు స్థానాలలో మాత్రమే ఎన్‌సీపీ విజయం సాధించింది. ఈ యువ విప్లవకారులు ఒక సంఘటిత రాజకీయశక్తిగా ఎందుకు ప్రభవించలేకపోయారు? హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి పోరాటం ఒక తరం మార్పుకు ఆరంభంగా కనిపించింది. అయితే అది ఆరంభంగానే మిగిలిపోయింది. ఎన్నికల పోరాటంలో సంపూర్ణ విజయంగా పర్యవసించలేదు.. బంగ్లా విద్యార్థుల పోరాటం సువ్యవస్థిత పాలక వర్గాలను కదిలించి వేసింది. అయితే వారిని పూర్తిగా రంగం నుంచి తొలగించలేకపోయింది. తారీఖ్ రెహ్మాన్ నాయకత్వంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మళ్లీ ఢాకాలో అధికారానికి వచ్చింది. బంగ్లా సంప్రదాయ పాలక పార్టీలలో అది ఒకటి. మౌలికంగా ప్రగతిశీల కొత్త శక్తులేవీ అధికారానికి రాలేదు. ఇటీవలే ముగిసిన మయన్మార్ ఎన్నికలలో కూడా ఇటువంటి పరిణామాలే చోటు చేసుకున్నాయి. సైన్యం మద్దతు ఉన్న యూనియన్ సాలిడారిటీ అండ్ డెవలప్‌మెంట్ పార్టీ (యూఎస్‌డీపీ) నిర్ణయాత్మక విజయం సాధించింది. విద్యార్థుల క్రియాశీలత పార్లమెంటరీ పోరాట పద్ధతులుగా పరిణమించలేదు. చారిత్రకంగా మయన్మార్‌లో ప్రభావశీల పౌర రాజకీయ శక్తి నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ. కుట్రతో అధికారంలోకి వచ్చిన సైనికాధికారులు ఆ ప్రజాస్వామిక సంస్థను పూర్తిగా అణచి వేశారు. ఆంగ్‌సాన్ సూకీపైనే ఆధారపడి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని అభివృద్ధి పరచుకోవడంలో ఎన్‌ఎల్‌డీ విఫలమవడం కూడా దాని అణచివేతకు దారితీసింది. సూకీ అధికారంలోకి వచ్చిన తరువాత, 1988 విప్లవంలో ప్రముఖ పాత్ర వహించిన విద్యార్థినాయకులు ఎవరినీ ఆమె ఏ విధంగానూ ప్రోత్సహించలేదు. విద్యార్థి ఉద్యమాలు విశాల సమాజం నుంచి సంపూర్ణ మద్దతును పొందుతున్నాయి. రాజకీయ, పాలనా వ్యవస్థల్లో మౌలిక మార్పుల పట్ల విస్తృత స్థాయిలో ఆశాభావాలను నెలకొల్పుతున్నాయి. విశ్వవిద్యాలయాలు చైతన్యశీల భావాలకు నెలవులు. అక్కడి విద్యార్థి లోకంలో భావవ్యాప్తి శీఘ్రగతిన జరగడం పరిపాటి. వ్యవస్థలను ప్రతిఘటించడంలో ముందుండడమే కాకుండా, ఆ కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే ఎలాంటి చిక్కులనైనా ఎదుర్కోవడానికి వారు సాహసిస్తారు. ఆ సాహస గుణం వల్లే విద్యార్థి ఉద్యమాలు ప్రభావదాయకమూ, సంచలనాత్మకమూ అవుతున్నాయి.

# 48 వార్డులో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న గంకల కవిత అప్పారావు యాదవ్

**- గుడ్ మార్నింగ్ గంకలతో వందల సమస్యల పరిష్కారం : గంకల కవిత అప్పారావు యాదవ్**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 48వ వార్డులో వార్డు ప్రజలకు 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ అభివృద్ధి పనులను నేరుగా దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. గుడ్ మార్నింగ్ గంకల పేరుతో వార్డులో సమస్యలను నేరుగా ప్రజలు వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చూపుతున్నారు. ఇందులో భాగంగా గురువారం వార్డులో ఏఎస్ఆర్ నగర్‌లో మెయిన్ డ్రైనేజీ నిర్మాణ పనులను నేరుగా పరిశీలించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. పనులను పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్‌కు నాణ్యతలో లోపం లేకుండా నిర్మాణ పనులు చేయాలని సూచనలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అభివృద్ధి పనులను పరిశీలించారు. వార్డులో అధికారులు, ప్రజలతో కలిసి పరుగులు పెడుతూ అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించి పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48వ వార్డులో చేపడుతున్న గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన వినతులను పరిశీలించి జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి జీవీఎంసీ మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వార్డు ప్రజల సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా వార్డులో గల ఏఎస్ఆర్ నగర్‌లో మెయిన్ డ్రైనేజీ నిర్మాణ పనుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గంకల కవితా అప్పారావు యాదవ్ పేర్కొన్నారు.

గుడ్ మార్నింగ్ గంకలతో వందల సమస్యల పరిష్కారం అయ్యాయని గంకల కవిత అప్పారావు యాదవ్ తెలి పారు. ఇందులో భాగంగా వార్డు అంతటా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి ప్రజల నుంచి పలు వినతలను స్వీకరించి తక్షణమే ఫోన్ లో అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారం చేయాలని సూచించారు. వార్డు అభివృద్ధికు నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్న కార్పొరేటర్ గంకల కవితా అప్పారావు యాదవ్‌కు వార్డు ప్రజలు హర్షద్వనులు తెలిపారు.

# ఘనంగా పెతకంశెట్టి అప్పల నరసింహం 90వ జయంతి వేడుకలు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ పశ్చిమ కార్యాలయం, గోపాలపట్నం నందు ప్రభుత్వ విప్, గణబాబు తండ్రి కీ.శే. పెతకంశెట్టి అప్పల నరసింహం 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి వేడుకల్లో కూటమి నేతలు కార్యకర్తలు అభిమానులు వివిధ సం ఘాల నాయకులు, 1062 సభ్యులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదా నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ మెగా రక్తదానం కార్యక్రమాలను పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి విశాఖ నగర మేయర్ శ్రీనివాసరావు ప్రత్యేక అతిథులు అపోలో హాస్పిటల్ సీఈఓ కృష్ణ ప్రసాద్ మరియు టీడీపీ యువనేత మౌర్య సింహ జనసేన నాయకురాలు అంగ దుర్గ ప్రశాంతి సూపరింటెండెంట్ బాలకృష్ణ, కోరమండల్ సంస్థ



నుంచి యూనిట్ హెడ్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ నారాయణ, కార్పొరేటర్స్ దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, శరగడం రాజశేఖర్, గల్లా చిన్న మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అప్పన్న సోదరి పైడితల్లమ్మ పరమహోత్సవం - నూతన వస్త్రాలు సమర్పించిన గంట్ల



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సింహాద్రి నాధుడు సోదరి అడవివరంతోపాటు 14 పరిసర గ్రామాల ప్రజలు ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి పరసమహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున సింహాచలం దేవస్థానంకు చెందిన అర్చకులు అమ్మవారిని సుప్ర భాత సేవతో మేలుకొలిపి ఆరాధన గావించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ఈ అమ్మ వారు అప్పన్న చరిత్రలో అత్యంత ప్రాచుర్యం పొందారు. ప్రతి ఏటా సింహాద్రినాథుడు పైడితల్లి అమ్మవారి కుమార్తెను వివాహం ఆడటం ఆనవాయితీగా వస్తుంది. లోక కళ్యాణార్థం నిర్వహించే అప్పన్న వార్షిక కళ్యాణము ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. పైడితల్లి అమ్మవారిని పరస మహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామస్తులు భక్తులు అమ్మవారును దర్శించుకున్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డాక్‌యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పైడితల్లి అమ్మవారు అత్యంత మహిమాన్వితులని నిరంతరం భక్తులకు అండగా ఉంటారని గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు.

# బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో మత్స్యకారులకు డ్రై ఫిష్ యూనిట్‌లు పంపిణీ

**- మత్స్యకారులతో ప్రత్యేక సదస్సు నిర్వహించిన యూనిట్ సిబ్బంది**




**అల్లవరం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ బి.వి. రాజేష్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌లో కళాశాల పరిశోధనా విభాగంచే రూపొందించిన డ్రై ఫిష్ యూనిట్‌లను గురువారం మత్స్యకారులకు ఉచితంగా అందజేశారు. కేంద్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డి.ఎస్.టి) సంస్థలోని సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ (సీడ్) విభాగం న్యూఢిల్లీ వారి ఆర్థిక సహాయంతో మత్స్యకారులకు ఎంతగానో ఉపయోగపడే చేపలను ఎండబెట్టే యంత్రానికి కళాశాలలోని పరిశోధనా విభాగం సమిష్టి కృషితో రూపకల్పన చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి మహేశ్వర్ తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఓడలరేవు, కరవాక, గోగన్నమఠం, రామేశ్వరం, రెబ్బనపల్లి, పల్లం, కాట్రేనికోన మొల్లేటి మొగ గ్రామాలకు చెందిన మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ప్రవీణ్, రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. రామన్, రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి ఏ.వై ఆర్.వి. ప్రసాద్ సభలో ప్రసంగించారు. ప్రిన్సిపాల్ మహేశ్వర్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం అందించిన ప్రోత్సాహంతో ఈ యంత్రాలను తయారు చేయడం జరిగిందన్నారు. రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ బి.వి.రామన్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం చేపల నాణ్యత పాడవకుండా ఎండబెట్టే యంత్రం ప్రాముఖ్యతను గుర్తించి మత్స్యకారులకు ఉపయోగపడే యంత్రాన్ని తక్కువ ఖర్చుతో రూపొందించామన్నారు. ఈ డ్రై ఫిష్ యంత్రం ద్వారా 20 నుండి 30 కేజీల వరకు పచ్చి చేపలు లేదా రొయ్యలను నాణ్యతతో ఎండబెట్టుకోవచ్చునన్నారు. ఏ విధమైన దుమ్మి, దూళి, మట్టి పడకుండా నూటికి నూరు శాతం పోషక విలువలు దెబ్బతినకుండా హై జెనిక్‌తో ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. అలాగే ఎండు చేపలే కాకుండా విజిటేబుల్స్, కొబ్బరి వంటి అనేక ఉత్పత్తులను ఈ యంత్రం ద్వారా డ్రై చేసుకోవచ్చని ఈ యంత్రం బహుళ ప్రయోజన కారి (మల్టీపర్పస్)గా ఉపయోగపడుతుందన్నారు. సహజంగా మూడు నుంచి నాలుగు రోజులు ఎండే చేపలు, రొయ్యలు ఈ యంత్రం ద్వారా రెండు రోజులలో నాణ్యతతో ఎండుతాయని మత్స్యకారులు వినియోగించుకుని లబ్ధి పొందాలని కోరారు. యంత్రం పనిచేసే విధానాన్ని శ్రీనివాసరావు మత్స్యకారులకు వివరించారు. మత్స్యకారులు తమ చేపలను తక్కువ కాలంలో తక్కువ ఖర్చుతో తక్కువ శ్రమతో చేపల నాణ్యత పాడవకుండా మంచి రేటు పలికే విధంగా సరఫరా చేయవచ్చునని ఈ యంత్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కళాశాలలో రూపొందించిన 15 డ్రై ఫ్రెష్ యూనిట్లను మత్స్యకారులకు చైర్పర్సన్ కనక దుర్గ చేతుల మీదుగా అందజేశారు. యంత్రం రూపొందించడంలో కృషి చేసిన కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ సుజిత్ కుమార్,కె విజయ ప్రసాద్‌లను పరిచయం చేయాగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ బోనం కనకయ్య, చైర్ పర్సన్ బోనం కనకదుర్గ నిర్వాహకులను అభినందించారు.

# నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలి

**- వార్షికోత్సవ వేడుకల్లో ఎంపీ ఉదయ శ్రీనివాస్**



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** నైతిక విలువలు, క్రమశిక్షణ గల విద్య అందించడం విద్యా సంస్థలకు ఎంతైనా అవసరం ఉందని దానికి ఎస్‌కె.కే.ఎం జూనియర్ కళాశాల కృషి చేయడం అభినందనీయమని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు అన్నారు. గురువారం పెద్దాపురం పట్టణం పద్మనాభ కాలనీలో ఉన్న ఎస్.కే.కే.ఎం జూనియర్ కళాశాలలో నిర్వహించిన 28వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడారు. కళాశాల కరస్పాండెంట్ కుంచె చినబాబు, చక్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మంచి నైపుణ్యం, నైతిక విలువలు శ్రద్ధ కలిగిన కళాశాల ఏదైనా ఉందంటే ఎస్ కే కే ఎం జూనియర్ కళాశాల అని కొనియాడారు. మీరు నేర్చుకునే విద్య, నడవడిక కూడా కళాశాలకు మీ తల్లిదండ్రులకు పేరు తెచ్చే విధంగా ఉండాలని తద్వారా మంచి భవిష్యత్తును సంపాదించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం 9వ వార్డు ఇంచార్జి త్రిపాగిరి పద్ధరాజు, వార్డు కౌన్సిలర్ ఓబిలిశెట్టి గణేష్, త్రిపాగిరి చంద్రముఖి, ధరణికోటా యోహాను, బెందులూరి స్వామి, విజ్జపురెడ్డి రాంబాబు, మలిరెడ్డి బుచ్చిరాజు, పన్నీరు వెంకటేశ్వరవు, పాలిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పూరీ లాంటి వాడు ప్రపంచంలోనే ఇంకొకరు లేరు



టాలీవుడ్ స్టార్ హీరో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తాజాగా డైరెక్టర్ పూరీ జగన్నాథ్ గురించి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రీసెంట్‌గా యూవీ కాన్సెప్ట్ బ్యానర్ నుంచి వచ్చిన కపుల్ ఫ్రెండ్లీ మూవీ టీమ్‌తో ప్రభాస్ ముచ్చటించగా, ఆ ఇంటర్వ్యూలో హీరో సంతోష్ శోభన్ తనకు ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ మూవీ అంటే ఎంతో పిచ్చి అని చెప్పారు. అందరికీ బుజ్జిగాడు సినిమా అంటే చాలా ఇష్టమని చెప్తుంటారు కానీ తనకు మాత్రం ఏక్ నిరంజన్ మూవీ అన్నా, ఆ మూవీలోని క్యారెక్టరైజేషన్స్ అన్నా, మీ స్టైలింగ్ అన్నా ఎంతో ఇష్టమని, మిమ్మల్ని కలిసినప్పుడు ఈ మాట చెప్పాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నా అని ప్రభాస్‌తో చెప్పారు. ప్రభాస్ కెరీర్‌లో స్పెషల్ మూవీస్‌గా నిలిచిన రెండు సినిమాలు బుజ్జిగాడు, ఏక్ నిరంజన్ సినిమాల ప్రస్తావనలో భాగంగా ప్రభాస్ పూరీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పూరీ జగన్నాథ్ లాంటి మనిషి రాష్ట్రంలో, దేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా ఉండరు అంటూ ఆయనపై ఉన్న గౌరవాన్ని వెల్లడించారు. ఆయన రాసే డిఫరెంట్ క్యారెక్టర్లు తనను ఎంతగా ఆకట్టుకున్నాయో ప్రభాస్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా బుజ్జిగాడు సినిమా కథ వినగానే తనకు ఆ క్యారెక్టరైజేషన్ విపరీతంగా నచ్చిందని, ఆ టైమ్‌లో తాను ఎవరితో మాట్లాడుతున్నా తెలియకుండా బుజ్జిగాడు క్యారెక్టర్ గురించే మాట్లాడేవాడినని గుర్తు చేసుకున్నారు ప్రభాస్. పూరీ రాసే క్యారెక్టర్లను ఎవరూ ఇమిటేట్ చేయలేరని, వాటిలో ఓ స్పెషల్ యాటిట్యూడ్, ఎనర్జీ, మాస్ అప్పీల్ ఉంటాయన్నారు ప్రభాస్. ఏక్ నిరంజన్ సినిమా అంటే కూడా తనకెంతో ఇష్టమని, ఆ సినిమాలో ఉండే డైలాగ్స్ నెక్స్ట్ లెవెల్లో ఉంటాయని, అబ్బాయిలు కూడా ఏడుస్తారా అనే డైలాగ్ అంటే తనకు బాగా ఇష్టమని, ఆ మూవీలో విలన్ క్యారెక్టర్‌కు కూడా పూరీ ఎంతో మంచి డైలాగ్స్‌ను రాశారని, తర్వాత ఆ డైలాగ్స్ బాలీవుడ్‌లో వచ్చిన దబాంగ్ మూవీలో కూడా వాడుకున్నారని, సోనూ సూద్ పూరీకి కాల్ చేసి ఆ డైలాగ్స్ వాడుకోవచ్చా అని అడిగితే పూరీ అందులో ఏముంది వాడుకోమన్నాడని, అతను రాసే డైలాగ్స్‌కు అంతటి క్రేజ్ ఉందని ప్రభాస్ పేర్కొన్నారు. పూరీ విషయంలో ప్రభాస్ చెప్పింది ముమ్మాటికీ వాస్తవమే. పూరీ కాస్త ఫోకస్ చేసి కథను రాసుకోవాలే కానీ ఆ మూవీతో పూరీ ఎంతో మ్యాజిక్ చేయగలరు.

అంతటి టాలెంట్ పూరీ సొంతం. ఇప్పుడంటే పూరీ కెరీర్‌లో కాస్త వెనుకంజలో ఉన్నారు కానీ ఒకప్పుడు ఆయన తీసే సినిమాలు, ఆ సినిమాలకు ఉండే క్రేజ్, ఫాలో యంగ్ పూర్తిగా వేరు. అందుకే బుజ్జిగాడు, ఏక్ నిరంజన్ సినిమాలకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. పూరీ గురించి అంత గొప్పగా చెప్తున్న ప్రభాస్ ఫ్యూచర్‌లో మరోసారి అతనితో కలిసి వర్క్ చేసే అవకాశముంటుందేమో చూడాలి.

# రష్మిక అమ్మాయిని లవ్ చేస్తుందా?



బాలీవుడ్‌లో ఒకప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేసిన కాక్ టెయిల్ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ వస్తోంది. షాహిద్ కపూర్, కృతి సనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కాక్ టెయిల్ 2 మీద సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో నటీనటుల పాత్రల గురించి వస్తున్న ఒక వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని అందరూ అనుకుంటున్న తరుణంలో ఒక షాకింగ్ లీక్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో రష్మిక మందన్న, కృతి సనన్ స్వలింగ ప్రేమికులుగా కనిపించబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. బాలీవుడ్ మీడియాలో వస్తున్న ఈ వార్త విన్న అభిమానులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే రష్మిక కెరీర్‌లో ఇది ఒక మోస్ట్ ఛాలెంజింగ్ రోల్ అవుతుందని చెప్పాలి. ఇలాంటి వెరైటీ కాన్సెప్ట్‌తో సినిమా వస్తుండటంతో అంచనాలు అప్పుడే పెరిగిపోయాయి. మొదటి పార్ట్‌లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొనే, డయానా పెంటీ మధ్య నడిచే లవ్ స్టోరీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. దానికి భిన్నంగా హోమీ అదజానియా ఈ సీక్వెల్‌ను చాలా బోల్డ్‌గా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జనరేషన్‌లో మారుతున్న రిలేషన్షిప్స్ నేపథ్యంలో ఈ కథ సాగబోతోందట. లవ్ రంజన్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తి కావడంతో ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. యూరప్, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో షూటింగ్ కంప్లీట్ చేసుకుంటున్న ఈ మూవీని సెప్టెంబర్ 2026లో రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కృతి సనన్ కూడా ఈ సినిమా విజువల్స్ చాలా ఫ్రెష్‌గా ఉండబోతున్నాయని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. నేటి తరం ఆలోచనలకు తగ్గట్టుగా ఈ సినిమా ఉంటుందని హింట్ ఇచ్చారు. అయితే రష్మిక పాత్ర గురించి వస్తున్న ఈ రూమర్ల మీద చిత్ర యూనిట్ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. బాలీవుడ్ పోర్టల్స్‌లో మాత్రం ఈ వార్త తెగ హల్చల్ చేస్తోంది. షాహిద్ కపూర్ పాత్ర కూడా ఇందులో చాలా విభిన్నంగా ఉంటుందని సమాచారం. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ మీద అటు బాలీవుడ్‌తో పాటు ఇటు టాలీవుడ్ ఆడియన్స్‌లో కూడా క్యూరియాసిటీ నెలకొంది. సెప్టెంబర్ రిలీజ్ కాబట్టి ఇంకా చాలా టైమ్ ఉంది. ఈలోపు సినిమా నుంచి వచ్చే టీజర్ లేదా ట్రైలర్‌తో రష్మిక క్యారెక్టర్ మీద ఉన్న సస్పెన్స్ వీడే ఛాన్స్ ఉంది. కేవలం రూమర్లతోనే ఇంత బజ్ క్రియేట్ అవుతుందంటే, ఇక ప్రమోషన్లు మొదలైన తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. రష్మిక ఈ బోల్డ్ స్టెప్ తీసుకుందో లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.

# సిద్ధు, నవీన్‌ల దారిలో రామ్...!



ఎనర్జిటిక్ స్టార్ రామ్ గత కొన్నాళ్లుగా సక్సెస్ కోసం చేయని ప్రయత్నం లేదు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఆ స్థాయి విజయం రామ్ చూడలేదు. గత నాలుగు ఐదేళ్లుగా రామ్ చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద వర్కౌట్ కావడం లేదు. గత ఏడాది 'ఆంధ్రా కింగ్ తాలూక' సినిమాతో రామ్ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమాకు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. రివ్యూలు కూడా పాజిటివ్‌గానే ఉన్నాయి. రామ్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. దర్శకుడి యొక్క పనితనంకి కూడా మంచి మార్కులు పడ్డాయి. స్క్రీన్ ప్లే బాగుందని అంతా మెచ్చుకున్నారు. కానీ సినిమాకు కలెక్షన్స్ మాత్రం రాలేదు. చాలా మంది ఓటీటీలో సినిమాను చూసి వావ్ అన్నారు కానీ, థియేట్రికల్ రన్ సమయంలో మాత్రం అటువైపు వెళ్లలేదు. సినిమాకు ఎంత పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినా ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేద్దాం అన్నట్లుగానే ఉన్నారు. ఆంధ్రా కింగ్ తాలూక సినిమా... ఆంధ్రా కింగ్ తాలూక సినిమా తర్వాత రామ్ సన్నిహితుల వద్ద చాలా ఆవేదన వ్యక్తం చేశాడని ఇండస్ట్రీ వర్గాల టాక్. ఆ సినిమా తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న రామ్ తిరిగి కొత్త సినిమా పనిలో పడ్డట్లుగా తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం తనకు నమ్మకస్తుడు అయిన దర్శకుడు కిషోర్ తిరుమల వద్ద రామ్ ఒక కథను తీసుకున్నాడట. ఆ కథతో పాటు మరో కథను రామ్ ఇప్పుడు డెవలప్ చేసే పనిలో ఉన్నాడు. రెండు కథలపై వర్క్ జరుగుతోంది. రామ్‌కి ఒక రైటింగ్ టీమ్ ఉంటుంది. ఆ టీమ్ ఇప్పుడు ఆ రెండు కథలను ఫైనల్ చేసే విధంగా సిట్టింగ్స్‌లో ఉన్నారు. ఇక్కడ చెప్పుకోవద్ద విషయం ఏంటంటే కథ చర్చల్లో రామ్ ప్రధానంగా పాల్గొంటున్నాడు. అధికారికంగా ఈ సినిమాకు రామ్ రైటర్‌గా వ్యవహరించబోతున్నట్లుగా ఆయన సన్నిహితులు, మీడియా సర్కిల్స్ వారి ద్వారా సమాచారం అందుతోంది. ఇప్పటికే నవీన్ పొలిశెట్టి, సిద్ధు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోలు కథ విషయంలో చాలా ఇన్వాల్వ్ అవుతారు. అంతేకాకుండా రైటింగ్ విషయంలో ఇద్దరు హీరోలు పూర్తి ఇన్వాల్వ్‌మెంట్ అవుతారని టాక్ ఉంది. టైటిల్ కార్డ్ పడకున్నా దర్శకత్వం సైతం ఈ హీరోలు చేస్తారు అనే టాక్ ఉంది. ఆ విషయం పక్కన పెడితే ఇప్పుడు రామ్ కూడా రైటింగ్ పై పూర్తి ఫోకస్ పెట్టాడని తెలుస్తోంది. చాలా సినిమాలు చేసిన అనుభవం ఉన్న రామ్‌కి రైటింగ్‌పై పట్టు ఉండటం చాలా కామన్ విషయం. అయితే పూర్తి ఇన్వాల్వ్‌మెంట్‌తో రైటింగ్ పై దృష్టి పెట్టడం ఎంతవరకు సాధ్యం అని కొందరు భావిస్తున్నారు. సినిమా షూటింగ్‌కి ముందు స్క్రిప్ట్ విషయంలో రామ్ ఇన్వాల్వ్‌మెంట్ ఉంటే మేకింగ్ సమయంలోనూ ఆయన ఇన్వాల్వ్‌మెంట్ ఉండే అవకాశం ఉంటుందని కొందరు అంటున్నారు. ఇప్పటి వరకు రామ్ తదుపరి సినిమా దర్శకుడు ఎవరు అనే విషయంలో క్లారిటీ రాలేదు.

# యశ్ 'టాక్సిక్' టీజర్.. ఈసారి కూడా అదే ఊచకోత



చాలా కాలంగా ఎదురు చూస్తున్న రాకింగ్ స్టార్ యశ్ 'టాక్సిక్' సినిమాకు సంబంధించిన తెలుగు టీజర్ వచ్చేసింది. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా యశ్ గత సినిమాల కంటే కాస్త భిన్నంగా, మరింత వైలెంట్‌గా ఉండే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. టీజర్‌లోని విజువల్స్ చూస్తుంటే ఒక రకమైన డార్క్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను చూపించనున్నట్లు అర్థమవుతోంది. టీజర్‌లో యశ్ ఎంట్రీ సీన్ చాలా స్టైలిష్‌గా ప్లాన్ చేశారు. ముఖ్యంగా చేతిలో సిగరెట్ పట్టుకుని, గంభీరమైన వాయిస్‌తో ఆయన చెప్పిన "వెన్ ఐ సే.. ఇట్స్ ఓవర్" అనే డైలాగ్ ఫ్యాన్స్‌కు బాగా కనెక్ట్ అయ్యేలా ఉంది. కేవలం గ్లామర్ కోసమే కాకుండా, క్యారెక్టర్‌లోని డెప్త్‌ని చూపించేందుకు యశ్ బాడీ లాంగ్వేజ్‌ను చక్కగా వాడుకున్నారు. ఒక బాత్ టబ్‌లో కూర్చుని బ్యాక్ సైడ్ నుండి కనిపించే విజువల్స్, అతని కళ్లలోని ఎరుపుదనం సినిమాలో డోస్ గట్టిగానే ఉంటుందని చెబుతున్నాయి. టీజర్‌లోని యాక్షన్ సీక్వెన్స్, డార్క్ సెట్టింగ్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ముఖ్యంగా సర్కస్ టెంట్‌లో జరిగే ఫైట్ సీన్స్, గొడ్డలితో చేసే విధ్వంసం వంటివి విజువల్‌గా చాలా రాగా ఉన్నాయి. ఒక సీన్‌లో కిల్లర్ క్లౌన్ మాస్క్ వేసుకున్న వ్యక్తి తల నరికే విజువల్ చూస్తుంటే, గీతూ మోహన్ దాస్ ఈసారి వైలెన్స్ విషయంలో ఎక్కడా తగ్గలేదనిపిస్తోంది. అయితే ఇది కేవలం మాస్ ఆడియన్స్‌కే కాకుండా, స్టైలిష్ యాక్షన్ ఇష్టపడే వారికి కూడా నచ్చేలా ఉంది. రవి బస్రూర్ తనదైన మార్క్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో టీజర్‌ను మరో లెవల్‌కి తీసుకెళ్లారు. డైలాగ్స్‌లో యశ్ వాయిస్ బేస్ సినిమా మూడ్‌ను పర్ఫెక్ట్‌గా ఎలివేట్ చేసింది. చివర్లో "ఐ యామ్ హోమ్.. డాడీ" అని చెప్పే డైలాగ్ వెనుక ఏదో పెద్ద ఎమోషనల్ ఫ్లాష్ బ్యాక్ ఉందనే ఆసక్తిని కలిగించింది. ఇది కేవలం ఒక రివెంజ్ డ్రామా మాత్రమే కాకుండా, డెప్త్ కథాంశం ఉంటుందనే నమ్మకాన్ని ఇస్తోంది.

టీజర్‌లోని కొన్ని సీన్స్ చూస్తుంటే ఇది కేవలం లోకల్ కథ మాత్రమే కాకుండా, విదేశీ నేపథ్యంలో సాగే క్రైమ్ నెట్‌వర్క్ అనిపిస్తోంది. చైనీస్ ల్యాంతర్లు, డిఫరెంట్ లొకేషన్స్ సినిమా గ్రాండియర్ ను చూపిస్తున్నాయి. అయితే 'కెజీఎఫ్'తో యశ్‌కు వచ్చిన క్రేజ్‌ను ఈ సినిమా ఎంతవరకు మ్యాచ్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. టీజర్‌లో చూపించిన మేకింగ్ వాల్యూస్ మాత్రం వరల్డ్ క్లాస్ రేంజ్‌లో ఉన్నాయి. 'టాక్సిక్' టీజర్ సినిమాపై ఉన్న పాజిటివ్ బజ్ ని కంటిన్యూ చేయడంలో సక్సెస్ అయింది. మార్చి 19న ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ కాబోతోంది. రణవీర్ సింగ్ 'ధురందర్ 2'తో క్లాష్ ఉన్నా, యశ్ టీజర్‌లోని కాన్ఫిడెన్స్ చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఇచ్చేలా కనిపిస్తోంది. మరి ఈ 'టాక్సిక్' మ్యాజిక్ థియేటర్లలో ఏ రేంజ్‌లో వర్కవుట్ అవుతుందో చూడాలి.

# సీతంరాజు సుధాకర్ చొరవతో బాధిత కుటుంబానికి చంద్రన్న భీమా - రూ. 5 లక్షలు సహాయం అందజేత





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని స్థానిక 41వ వార్డు, సిరిల్ వీధికి చెందిన దుక్క జోజిబాబు (పెయింటర్) తెలుగు దేశం పార్టీ కార్యకర్తగా సేవలందించారు. ఆయన భార్య దుక్క సంతోషితో కలిసి ఇద్దరు చిన్నపిల్లలతో జీవనం సాగిస్తున్నారు. అయితే గత సంవత్సరం 03 సెప్టెంబర్ 2025న జ్ఞానాపురం కూడలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జోజిబాబు తీవ్రంగా గాయపడి, వెంటనే కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్) ఆసుపత్రికి తరలించి నప్పటికీ, దురదృష్టవశాత్తు అతను ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, చంద్రన్న భీమా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు, 41వ వార్డు అధ్యక్షులు ఐతి. మధు మరియు ఐతి. రవి మరియు మైలపిల్లి శ్రీనివాస్ అవసరమైన దరఖాస్తు పత్రాలను సేకరించి, బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మంగళగిరి కార్యాలయంలో సమర్పించారు. సీతంరాజు సుధాకర్ చొరవతో మరియు వార్డు అధ్యక్షుల కృషి ఫలితంగా, ఈరోజు బాధిత కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలో చంద్రన్న భీమా పథకం ద్వారా 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) నేరుగా జమ చేయబడ్డాయి. ఈ సందర్భంగా సీతంరాజు. సుధాకర్ మాట్లాడుతూ, నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమలవుతున్న చంద్రన్న భీమా పథకం ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు గొప్ప అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం అనాథలైన చిన్నపిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడటంతో పాటు, వారి కుటుంబానికి భరోసాను అందిస్తుందని అన్నారు. అలాగే తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తల కుటుంబాలకు ఎటువంటి సమస్య వచ్చినా, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దుక్క వర ప్రసాద్ (జోజిబాబు తమ్ముడు) మాట్లాడుతూ, ఈ ఆర్థిక సహాయాన్ని అందించిన నారా చంద్రబాబు నాయుడుకి మరియు సీతంరాజు సుధాకర్‌కి తమ కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో మేటి 95వ వార్డుకు రాదు సాటి

### - అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ ముమ్మన





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 95వ వార్డు లక్ష్మీపురం నియర్ వసంతాగార్డెన్, అమృత నగర్ ప్రాం తాలలో జీవీఎంసీ నిధులు 46.60 లక్షలు రూపాయలుతో జరుగు తున్న సిమెంట్ రోడ్లు పనులను స్థానిక 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు గురువారం నాడు పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, వాటరింగ్ తప్పనిసరిగా చెయ్యాలని కాంట్రాక్టరుకు సూచించారు. అడిగిన వెంటనే కార్పొరేటర్ స్పందించి రోడ్లు ఏర్పాటు చేయిస్తున్నందుకు స్థానిక ప్రజలు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆడారి సన్యాసిరావు, చిట్టిబోయిన అంజి, మాజీ సర్పంచ్ బల్ల రాంబాబు, బిజెపి 95, 97వ వార్డుల సోషల్ మీడియా కన్వీనర్ కెవి.సంతోష్ యాదవ్, కోలని ప్రతినిధులు పరవాడ నర్సింగరావు, ప్రసాద్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు,

# సర్వోత్తమ గ్రంథాలయంలో ఉచిత పుస్తకాల పంపిణీ



**విజయవాడ, (రాజధాని వార్తలు):** గత 9 సం.లుగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, సర్వోత్తమ గ్రంథాలయంల ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఈసారి 2026 ఫిబ్రవరి 21, 22 తేదీలలో విజయవాడ పటమట, బెంజిసర్కిల్ సమీపంలోని సర్వోత్తమ గ్రంథాలయంలో జరుగుతుందని, తొలిరోజు 21వ తేదీ శనివారం ఉదయం 9.30 ని.లకు, ఆం.ప్ర.ధర్మ పరిరక్షణ ట్రస్టు ఛైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో సాధారణ గ్రంథాలతో పాటు తత్వ శాస్త్రం, మతాలు, ఆధ్యాత్మిక, సాంఘిక, భాష, ఇంజనీరింగ్, వైద్య, విజ్ఞాన శాస్త్రాలు, కళలు, తెలుగు, ఆంగ్ల సాహిత్య గ్రంథాలు, చరిత్ర, బాల సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం తదితర విషయాలకు చెందిన పుస్తకాలే కాకుండా పదవ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన పాఠ్య గ్రంథాలు, వివిధ విద్యాసంస్థల స్టడీ మెటీరియల్స్‌తో కలిపి దాదాపు 38,430 కు పైగా పుస్తకాలు ఈ కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలియ జేశారు. ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు ఈ పంపిణీ జరుగుతుందని, విషయ ప్రాతిపదిక గా విభజించి ప్రదర్శిస్తున్న ఈ పుస్తకాల నుండి పౌరులు ఎవరైనా తమకు నచ్చిన రెండు పుస్తకాలను ఎంపిక చేసుకొని తీసుకు వెళ్లవచ్చునని తెలిపారు. అరుదైన, ప్రస్తుతం ఎక్కడా లభించని పుస్తకాలు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారితోపాటు, వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే వారికి కూడా ఉపయోగపడే వేలాది పుస్తకాలు ఈ ప్రదర్శనలో ఉంటాయి కాబట్టి పౌరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో పర్యటించనున్న విక్రమ్ పూల

**విజయనగరం, (రాజధాని వార్తలు):** మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర అధికార భాషా సంఘం ఛైర్మన్ విక్రమ్ పూల విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారని తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు.ఆ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో నిర్వహిస్తున్న ఉత్సవంలో విక్రమ్ పూల పాల్గొంటారని అన్నారు. 1958 ఆగస్టు 20వ తేదీన విజయవాడలో జన్మించిన విక్రమ్ ఆర్ట్స్‌లో మాస్టర్ డిగ్రీతో పాటు న్యాయశాస్త్రంలో పట్టా సాధించారు. అధికార భాషా సంఘం ఛైర్మన్‌గా బాధ్యతలను చేపట్టిన తరువాత విక్రమ్ విజయనగరంలో తొలిసారిగా పర్యటిస్తున్నారని గురుప్రసాద్ పేర్కొన్నారు. ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమైక్య భారతి సమన్వయకర్త పి.కన్నయ్య, గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ ఏ శ్రీనివాసరావు, డైరెక్టర్ రాజేష్, ప్రిన్సిపాల్ మల్లిక తదితరులు పాల్గొన్నారు. ఇంతింతై వటుడింతై ఎదిగిన విక్రమ్ పూల విలువలు గల పాత్రికేయ వృత్తి నుండి ఇంతింతై వటుడింతై విక్రమ్ పూల ఎదిగారు. తెలుగు పాత్రికేయ రంగంలో మొట్టమొదటి రాజకీయ వారపత్రిక "ఆదివారం" కు సబ్ ఎడిటర్‌గా సేవలందించారు. ఈ తరం అనే పేరుతో గల రాజకీయ వారపత్రికకు సీనియర్ సబ్ ఎడిటర్‌గా వ్యవహరించారు. పల్లకి, మయూరి వారపత్రికలకు, బొబ్బిలిపులి రాజకీయ వారపత్రికకు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా సేవలందించారు. ఆంధ్ర భూమి దినపత్రికలో సీనియర్ సబ్ ఎడిటర్‌గా సేవలందించారు. షేర్ కోలమ్ బిజినెస్ వీక్లీకి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా వ్యవహరించారు. తెలుగుదేశం మ్యాగజైన్‌కు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా విశేషమైన సేవలందించారు.



1993లో పల్లకీ వారపత్రికలో ఎన్‌టిఆర్ జీవిత చరిత్రను రాసారు. 2013లో నారా చంద్రబాబునాయుడుపై మహా స్వాప్నికుడు అనే రచన గావించారు. ఎన్‌టి రామారావు అసెంబ్లీలో చేసిన ప్రసంగాలను, ఇతర చారిత్రాత్మక ప్రసంగాలకు సంపాదకునిగా వ్యవహరించారు. ఎన్ టి ఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా శకపురుషుడు అనే రచన చేసారు. తెలంగాణా మాజీ హోంమంత్రి, రాజ్యసభ సభ్యులు టి.దేవేందర్ గౌడ్ అసెంబ్లీలోను, రాజ్యసభలోను చేసిన ప్రసంగాలకు అక్షరరూపం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలను రెండు భాగాలుగా ప్రచురించారు. 1984 ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం వివరాలతో ఎన్ టి ఆర్ సజీవ చరిత్ర పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపచేసారు. వివిధ యూ ట్యూబ్ ఛానల్స్‌లో 250కు పైగా రాజకీయ ఇంటర్వ్యూలు చేసారు. 2014 నుండి గడిచిన 14 ఏళ్లుగా రచయితగా విశేషంగా రాణించడమే గాక ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా, రాజకీయ విశ్లేషకునిగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ, క్రీడా, వ్యాపార, పర్యావరణ రంగాలకు చెందిన వ్యాసాలు పుంఖానుపుంఖాలుగా రాసారు.

# పరిపూర్ణమైన వ్యక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలి

### - ఆహార్యం మార్పుతో నాణ్యమైన తరం తయారవుతుంది : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కేవలం పాస్ కావడమే ప్రధానం కాదని, వారు సమాజంలో నిలదొక్కుకునేలా పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థికీ అన్ని తెలిసి ఉండాలని, ఆత్మవిశ్వాసంతో సమాజంలోకి అడుగుపెట్టాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందుకు ఆహర్యం, బాష, వృత్తి నైపుణ్యాలు వంటివి మెరుగుపడాలని అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సైన్స్ ఉపాధ్యాయులు, ఒకేషనల్, ఇనస్ట్రక్టర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే కాకుండా, వారి జీవనశైలి, ఆహార్యంలో గుణాత్మక మార్పును తీసుకురావాలని అన్నారు. కేవలం పాఠ్యపుస్తకాల విజ్ఞానమే కాకుండా నిజ జీవితానికి అవసరమైన భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దించడమే అసలైన చదువని గుర్తుచేసారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒక రోల్ మోడల్‌గా ఉండాలని, పాఠశాలకు వచ్చేటప్పుడు సరైన ఆహార్యంతో, నీట్‌గా సిద్ధమై రావడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు గౌరవం పెరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల స్థాయికి దీటుగా ఆహార్య నాణ్యతను ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తీసుకురావాలని, తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకోవాలని హితవు పలికారు. ఆహార్యం మెరుగుపరచుకోవడానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడానికి 'బ్యూటీషియన్ ఇన్‌స్ట్రక్టర్లను' అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని, వీరు ఉపాధ్యాయులు, విద్యార్థులను అందంగా తయారుకావడం పట్ల అవగాహన కల్పిస్తారని చెప్పారు. మంచి దుస్తులు ధరించడం, ఇతరత్రా చిన్న చిన్న మార్పుల ద్వారా సమాజంలో సానుకూల మార్పును తీసుకు రావచ్చని ఈ ప్రయోగం ఉద్దేశ్యమని తెలిపారు. ఆహార్యం బాగుండటమే కాకుండా, విద్యార్థులు ఆరోగ్యకరమైన చిట్కాలను పాటించడం ద్వారా సంతోషంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ ఒక సమూహంగా ఏర్పడి, ఆహార్యం విషయంలో ఒకరికొకరు సలహాలు ఇచ్చుకుంటూ పాఠశాల వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలని కోరారు. ఈ మార్పు ద్వారా ఒక నాణ్యమైన తరాన్ని నిర్మించడమే మా అంతిమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి బాష, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరింత మెరుగుపడాలని అన్నారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తప్పనిసరిగా కంప్యూటర్ నైపుణ్యం కలిగి ఉండాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. సైన్స్ నుంచి విద్యార్థులు జీవితంలో ఎలా ఎదుర్కోవాలో అవగాహన పెంపొందించాలని, అలా చేస్తే విద్యార్థులకు ఇష్టమైన ఉపాధ్యాయులుగా ఉంటారని ఉద్బోధించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి ఒక పారిశ్రామిక వేత్త కావాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎ.విజయ శాంతి, జిల్లా బిసీ సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న, సైన్స్ ఉపాధ్యాయులు, ఒకేషనల్, ఇనస్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగ చిన్నారుల విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకం : జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**భద్రాచలం, (రాజధాని వార్తలు):** దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. హైదరాబాద్ నగరంలోని గవర్నమెంట్ కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్, దోమలగూడలో నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వివిధ విభాగాలలో మొత్తం 16 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో 11 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లాకు గౌరవం తీసుకు వచ్చారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించిన దివ్యాంగ చిన్నారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడీఓసీ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు మెడల్స్ మరియు సర్టిఫికేట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ఆదర్శప్రాయమని అన్నారు. దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు మరింత కీర్తి తీసుకు రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలలో భద్రాచలం మండలానికి చెందిన జైష్ణవి డిస్కస్ త్రోలో ప్రథమ బహుమతి సాధించగా, అదే మండలానికి చెందిన చాతుర్య ద్వితీయ స్థానం పొందారు. దమ్మపేట మండలం నుండి శశిముఖ శ్రీ హర్షవర్ధన్ 50 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ బహుమతి సాధించారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆసిఫ్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించగా, చరణ్ డిస్కస్ త్రోలో ద్వితీయ బహుమతి సాధించారు. లక్ష్మీదేవిపల్లి మండలం నుండి అనురాధ లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి సాధించగా, మ్యూజికల్ చైర్ పోటీలో ప్రథమ బహుమతి పొందారు. చుంచుపల్లి మండలం నుండి సాయిచరణ్ లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించారు. మణుగూరు ప్రాంతానికి చెందిన భవాని లెమన్ అండ్ స్పూన్ పోటీలో ద్వితీయ బహుమతి, అనిత తృతీయ బహుమతి సాధించారు. మొత్తం నాలుగు ప్రథమ, నాలుగు ద్వితీయ, మూడు తృతీయ స్థానాలతో జిల్లా దివ్యాంగ విద్యార్థులు 11 పతకాలను సాధించి విశేష ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు యస్.కె. సైదులు, ఎన్.సతీష్ కుమార్, సమ్మిళిత శిక్షకులు సిద్దయ్య, శ్రీరామ్, రామారావు, పద్మావతి, శుభకర్, నాగలక్ష్మి, జానకి, నాగశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో శత శాతం ఫలితాలను సాధించాలి

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి
## - విటి అగ్రహారం జెడ్‌పిహెచ్ స్కూల్ ఆకస్మిక తనిఖీ







**విజయనగరం, (రాజధాని వార్తలు):** పదో తరగతిలో శతశాతం ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక విటి అగ్రహారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి బోధన గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు, పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక వంద రోజుల శిక్షణా కార్యక్రమం, మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, పాఠశాలలోని ఇతర సమస్యలను తెలుసుకున్నారు. సుమారు 106 మంది పదోతరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కిచెన్ షెడ్ శిధిలావస్థకు చేరుకుందని, మరుగుదొడ్లు, ఆర్‌ఓ ప్లాంట్ మరమ్మతులు చేయాల్సి ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మార్టిన్ లూథర్ కలెక్టర్‌కు వివరించారు. పదోతరగతిలో అందరూ ఉత్తీర్ణత సాధించేవిధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఇతర సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# పరిశ్రమల ఏర్పాటుకు మౌలిక సదుపాయాలు

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి
## - కొండకరకాం ఎంఎస్ఎంఈ పార్కు స్థలం పరిశీలన





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో భారీ ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని కొండకరకాం గ్రామ పరిధిలోని ప్రతిపాదిత ఎంఎస్ఎంఈ పార్కు స్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి సందర్శించారు. సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఈ పార్కులో రోడ్లు, కాలువలు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు.

స్థలాన్ని చదునుచేసి, వీలైనంత వేగంగా వాటిని కల్పించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్‌డిఓ డి.కీర్తి, పరిశ్రమలశాఖ జిఎం కరుణాకర్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఎం.మురళీ మోహనరావు, తాహసీల్దార్ కూర్మనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# జిల్లా కౌలు రైతుల మహాసభలను జయప్రదం చేయండి



**మక్కువ, (రాజధాని వార్తలు):** పార్వతీపురంలో జరిగే కౌలు రైతుల సంఘం మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొల్లి గంగు నాయుడు వెంకట బైరపురంలో కరపత్రం విడుదల చేసి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడారు జిల్లాలో సుమారు 60 వేల మంది కౌలు రైతులు కౌలు వ్యవసాయం చేస్తున్నారని, వ్యవసాయం గిట్టుబాటు కానీ పరిస్థితుల్లో వ్యవసాయం విడిచిపెట్టి ఉద్యోగాలు వ్యాపారాలకు భూ యజమానులు తరలిపోతున్న పరిస్థితుల్లో వ్యవసాయం చేయడం కౌలు రైతులకు కత్తి మీద సాములా మారిందని అన్నారు కౌలు రైతులు అనేక ఇబ్బందులకు ఓర్చి వ్యవసాయం చేయబట్టే ఈరోజు ప్రజలకు తిండిగింజలు అందుబాటులోకి వస్తున్నాయని, కానీ కౌలు రైతుకు మాత్రం అప్పులు మిగులుతున్నాయని అన్నారు గత మూడు సంవత్సరముల నుండి కౌలు రైతుల సమస్యలపై జిల్లాలో సంఘం పని చేస్తుందని సిసిఆర్సి కార్డ్‌లు ఇవ్వాలని రుణాలు ఇవ్వాలని పంట నష్ట పరిహారాలు మరియు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అండ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాటాలు చేస్తుందని మళ్లీ రానున్న మూడేళ్ల పాటు కౌలు రైతుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఈ మహాసభల్లో కార్యాచరణ రూపొందిస్తారని కాబట్టి కౌలు రైతుల మహాసభలకు కౌలు రైతులతో పాటు ప్రజలు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిట్టల చినబాబు, పిట్టల గోపి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో శత శాతం సుఖ ప్రసవాలు జరగాలి

## - ఆసుపత్రులన్నీ ఏ+ గ్రేడ్ సాధించాలి - ప్రాంగణాలన్నీ హాయిగా ఆహ్లాదాన్ని పంచాలి
## - వైద్యులు రోగులతో ప్రేమగా మెలగాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర రెడ్డి వెల్లడి




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో శతశాతం సుఖ ప్రసవాలు జరగాలని, సిజేరియన్ అవసరం రాకూడదని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి వైద్యులకు స్పష్టం చేశారు. సుఖ ప్రసవాలు జరిగేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, సీజీరియన్ కేసులకు గల సైంటిఫిక్ కారణాలను తెలుసుకొని, వాటిని నివారించే దిశగా కృషిచేయాలని వైద్యులను కోరారు. ప్రతీ ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు జరిగేందుకు ప్రముఖ గైనకాలజిస్టుతో ఆసుపత్రులు వారీగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని డీసీహెచ్ఎస్ ను కలెక్టర్ ఆదేశించారు. గురువారం జిల్లాలోని ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి పనులపై జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, వైద్యాధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులు, సిహెచ్సీలు, పిహెచ్సీ లన్నీఏ౦ గ్రేడ్ సాధించేలా లక్ష్యం కావాలని, బాగాలేని ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని, పనిచేయని వివరాలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఆసుపత్రుల్లో ఉండే పరికరాలన్నీ సరైన పద్ధతిలో వినియోగం కావాలని, చిన్న కారణాలతో వినియోగాన్ని నిలిపివేయరాదని, ఇందుకు అవసరమైన అన్ని మార్గదర్శకాలు జారీ చేయాలని సూచించారు. ముస్తాబు కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఆసుపత్రి ముస్తాబు కావాలని, ఆసుపత్రులోకి అడుగుపెట్టిన వెంటనే హాయిగా, ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిందాలని, ఇందుకు అవసరమైన బ్యూటిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో ఒక నర్సరీ ఏర్పాటుచేసి, పూల మొక్కలను తొట్టెల్లో వేసి పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రులన్నీ పారిశుధ్యంలో, పరిశుభ్రంలో, సక్సెస్ రేటులో మన్యం జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఆసుపత్రులతో పాటు ప్రహరి గోడలకు మంచి రంగులు వేయిందాలని, ప్రహరిగోడలు లేని ఆసుపత్రులకు బయో ఫెన్సింగ్ ఇస్తామని చెప్పారు. క్యాంపస్ మొత్తం గ్రీన్ పెన్సింగ్ తో అందంగా కనిపించడమే కాకుండా, పదేళ్ల తరువాత వాటిపై ఆదాయం వచ్చేలా చేస్తుందన్నారు. జిల్లాలో ఇకపై నో పెన్.. నో పేపర్ హాస్పిటల్స్ కావాలని, ప్రతి వ్యవహారం కూడా ఆన్ లైన్ ద్వారానే జరగాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు ప్రేమగా మెలగాలని, ఒక మంచి వాతావరణంలో వైద్యం అందించాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతీ రోగిని గుర్తించి ప్రభుత్వమే ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తుందనే భరోసా ప్రజల్లో కల్పించాలన్నారు. మన్యం హెల్పింగ్ హాండ్స్ కింద ఎక్కువ సంఖ్యలో యువత పాల్గొనేలా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని, ఇందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. అలాగే వచ్చిన వాలంటీర్లు నెలలో కనీసం మూడు సార్లు అయినా తన సేవలు అందించేలా ప్రోత్సాహించాలని వివరించారు. ఆసుపత్రుల్లో పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, అన్ని సదుపాయాలు సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. జి.నాగభూషణ రావు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.శివ నాగజ్యోతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, ప్రోగ్రాం మేనేజర్ డా. టి.జగన్మోహనరావు, ఇతర వైద్యాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "రాకోటి రాములు" ఆధ్వర్యంలో "గోడ పత్రిక" విడుదల



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండల కేంద్రమైన గజపతి నగరం గ్రామంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గోడపత్రికను కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రాకోటి రాములు, గొర్లె శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతు సంఘం నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 23వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన ధర్నా కార్యక్రమం చేపడతామని వారు విలేకరులకు తెలియజేశారు. ముఖ్యంగా సిసిఆర్ కార్డు వచ్చిన కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి అన్నదాత సుఖీభవ, పంట రుణాలు అందజేయాలని వారు కోరారు. అదేవిధంగా పంట నష్టపరిహారాలు బీమా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుల టీ. పైడిపనాయుడు నాయకులు ఆకిరి సత్తిబాబు, చోడవరపు అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఉద్యోగిని అంటూ వృద్ధుడికి టోకరా ఇచ్చిన ప్రబుద్ధుడు



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం కోన గ్రామానికి చెందిన వృద్ధుడు రౌతు చిన్నం నాయుడు చెముడు గ్రామంలో తమ బంధువుల ఇంటికి వెళ్లేందుకు కోన నుండి ఆటోపై మక్కువ వచ్చి చెముడు వెళ్ళేందుకు నడుచుకొని ఆటో స్టాండ్‌కు వెళుతుండగా వెనుక నుండి మోటార్ బైక్‌పై హెల్మెట్ పెట్టుకుని ఒక అపరిచిత వ్యక్తి వచ్చి వృద్ధుడితో మాట కలుపుతూ నేను మీ గ్రామానికి చెందిన ఉద్యోగిని అంటూ నేను కూడా వెళుతున్నాను. నువ్వు నాకు తెలిసినవాడివి అని నమ్మబలికి వృద్ధుడిని బైక్‌పై ఎక్కించుకొని చెముడు వెళ్ళు మార్గం మధ్యలో ఆపి నా ఫోన్ పేలో డబ్బులు ఉన్నాయి కానీ అర్జెంటుగా నాకు వంద రూపాయలు అవసరమైంది. నీ దగ్గర ఉంటే ఇవ్వు చెముడు వెళ్లినాక నీకు ఇచ్చి వేస్తాను అన్నాడు. వృద్ధుడు తన వద్ద చిల్లర లేదని 500 రూపాయల నోటు ఇవ్వగా నీవు ఇచ్చటనే ఉండు చిల్లర మార్చుకొని వస్తాను అని చెప్పి వృద్ధుడిని బండిపై నుండి దింపేసి వెళ్ళిపోయినాడు. సుమారు అతను తిరిగి వస్తాడని వృద్ధుడు రెండు గంటల సమయం పాటు వేచి చూడగా ఎప్పటికీ రాకపోయేసరికి తాను మోసపోయానని గ్రహించి వెనుతిరిగి మక్కువ వచ్చి జరిగిన మోసాన్ని మక్కువ పోలీస్ స్టేషన్కు వెళ్లి చెప్పగా వారు సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా వృద్ధుడు ఎక్కిన బైక్ నెంబర్ కనిపించలేదు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పంపివేశారు. ఈ సందర్భంగా పోలీసు వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల మాటను నమ్మి మోసపోరాదని పోలీసు వారు పలుసార్లు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ఇంకా ఇటువంటి మోసాలకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానదం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# వారంలో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్‌కు స్థలాల సేకరణ పూర్తి కావాలి

**- ఒప్పందం ప్రకారం 4 నెలల్లో యూనిట్లు ఏర్పాటు చేయాలి - బయోమైనింగ్ క్లియరెన్స్‌కు ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లే కీలకం - అధికారులకు, ఏజెన్సీలకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ ఆదేశాలు**



**విజయవాడ, (రాజధాని వార్తలు):** నగరాలు, పట్టణాలలో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్‌కు కావలసిన భూ సేకరణ వారం లోపల పూర్తి చేయాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్లు (ఆర్డీలు), మున్సిపల్ కమిషనర్లు, ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పే ఏజెన్సీల వారితో గురువారం ఆయన వీడియో సమావేశంలో మాట్లాడారు. ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ని ఎంత తొందరగా ఏర్పాటు చేస్తే, అంత తొందరగా లెగసీ వేస్ట్ ని క్లియర్ చేయగలుగుతామని చెప్పారు. అప్పుడే, డంప్ యార్డులలో పేరుకుపోయిన చెత్తని కూడా క్లియర్ చేసి, ఆ ప్రాంతంలో పచ్చదనంతో నిండిన పార్కులు ఏర్పాటు చేసుకోగలుగుతామని చెప్పారు. బయోమైనింగ్ క్లియరెన్స్‌కు ప్రాసెసింగ్ యూనిట్లే కీలకం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఈ అంశాలపైనే దృష్టి పెట్టమన్నారని చెప్పారు. ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్‌కు స్థలాల సేకరణకు, యూనిట్స్ ప్రారంభించడానికి చైర్మన్ పట్టాభిరామ్ డెడ్ లైన్ విధించారు. రాష్ట్రంలో మొత్తం 107 నగరాలు, మున్సిపాల్టీలలో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. వాటిలో 72 చోట్ల మాత్రమే భూమి అందుబాటులో ఉందన్నారు. మిగిలిన చోట్ల కూడా యూనిట్స్ స్థాపనకు భూమిని గుర్తించి, ఖరారు చేయాలన్నారు. అలాగే, మనం సేకరించే భూములు ఆయా నగరాలు, పట్టణాలకు అవకాశం ఉన్నంతమేర దగ్గరగా ఉండేట్లు చూడాలన్నారు. కొన్ని మున్సిపాల్టీలలో భూమి అందుబాటులో ఉందని, అయితే, రెండు మూడు స్థలాలు ఉన్నందున ఏదో ఒక భూమిని ఖరారు చేయవలసి ఉందని ఆర్డీలు చైర్మన్ పట్టాభిరామ్‌కు వివరించారు. మరికొన్ని చోట్ల భూమి అందుబాటులో లేనట్లు తెలిపారు. భూమి గుర్తింపునకు సంబంధించి మూడు రకాలుగా విభజించుకోమని చైర్మన్ పట్టాభిరామ్ అధికారులకు సలహా ఇచ్చారు. 1. అందుబాటులో ఉన్న భూమి, 2.భూములు అందుబాటులో ఉండి, ఖరారు చేయవలసిన భూమి, 3. భూమి అందుబాటులో లేకపోవడం మూడుగా విభజించుకొని, వేగవంతంగా స్థలాలు సమకూర్చమని ఆదేశించారు. ఏ జిల్లాలోనైనా భూమికి సమస్యలు ఉంటే, సంబంధింత అధికారులు ఆయా జిల్లాల కలెక్టర్లను కలిసి, సమస్య వివరిస్తే పరిష్కరిస్తారని పట్టాభిరామ్ చెప్పారు.

**ఏజెన్సీలకు డెడ్ లైన్**


ఒప్పందం ప్రకారం నాలుగు నెలల్లో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్ సిద్ధం చేయాలని ఏజెన్సీలను చైర్మన్ పట్టాభిరామ్ ఆదేశించారు. ఏజెన్సీల వారు ఆయా ఆర్డీలను కలిసి, సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. యూనిట్స్ స్థాపించే వివరాలు, భూములకు సంబంధించిన డేటాను ఆర్డీలకు అందజేయమన్నారు. రెండు నెలల్లో సివిల్, ఎలక్ట్రిక్ వర్క్ పూర్తి చేయాలని, మరో 5 వారాల్లో మిషనరీ పనులు పూర్తి కావాలని, ఆ తర్వాత మరో వారంలో ట్రైల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. ఒప్పందం ప్రకారం మొత్తం నాలుగు నెలల్లో యూనిట్లను ప్రారంభించాలని డెడ్ లైన్ విధించారు. ప్లాంట్ ఏర్పాటుకు భూమితోపాటు పవర్ కూడా అందుబాటులో ఉందో, లేదో ముందుగానే చెక్ చేసుకోవాలని సూచించారు. అనుకున్న సమయానికి ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్ పనులు పూర్తి కావడానికి అందరూ సహకరించాలని చైర్మన్ పట్టాభిరామ్ కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఆర్డీలు, కమిషనర్లు, ఇతర అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లోకేష్‌పై జగన్ చేసిన విమర్శలకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కౌంటర్



**అమరావతి, (రాజధాని వార్తలు):** యువనేత, మంత్రి నారా లోకేష్‌ను విమర్శించే నైతికహక్కు జగన్‌కు లేదు. తన సొంత ఖర్చుతో కొలంబో వెళ్ళానని మంత్రి లోకేష్ చెప్పిన తర్వాత కూడా జగన్ అసత్యాలు మాట్లాడడం శోచనీయం. ఇంకా ఎంతకాలం అబద్దాలు, అవాస్తవాలతో జనాన్ని మభ్యపెడతారు జగన్ రెడ్డీ? జగన్‌రెడ్డి అబద్దాలు చెప్పడంలో గోబెల్స్‌ను మించిపోయారు. అబద్ధాలను అచ్చుగుద్దినట్లు నిజాలుగా ప్రజలకు చెప్పడంలో ఆయనను మించిన వారు బహుశా సమకాలీన రాజకీయాల్లో మరెవరూ ఉండరు. అబద్దాలను అందంగా వండి వడ్డించడంలో జగన్మోహన్‌రెడ్డి దిట్ట. తన అసత్య సాక్షి పేపరులో అవాస్తలను రాయించి మంత్రి లోకేష్ పై బురదజల్లడం సిగ్గు మాలిన చర్య. ఏ అనధికారిక కార్యక్రమానికి వెళ్ళిన సొంత ఖర్చులతో వెళ్ళే సంప్రదాయం లోకేష్‌ది. గత అయిదేళ్ళ వైసీపీ హయాంలో జగన్ విమానాలు, హెలికాప్టర్లలో తిరగడానికి రూ 222.85 కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఇప్పుడేమో లోకేష్‌పై దుష్ప్రచారం చేయడాన్ని చూస్తే గురివింద పూస సామెత గుర్తుకు వస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు, ఉద్యోగులు కనీస సదుపాయాలు కోసం కష్ట పడుతుంటే జగన్ మాత్రం ఆయన విలాసవంతమైన భవనాల నిర్మాణానికి రూ 500 కోట్ల (రుషికొండ) గాల్లో తిరగడానికి రూ 222 కోట్లు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అటువంటి వ్యక్తి లోకేష్‌ను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది. వాస్తవాలు మాట్లాడకపోతే వచ్చేసారి సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడం తథ్యం. లోకేష్‌పై జగన్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాను.

# పొలంబడిలో "ఆగ్రో ఎకో" పై అవగాహన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి వి.మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయంలో "ఆగ్రో ఎకో సిస్టం"పై పొలంబడి రెతులకు వివరించారు. రైతులు పొలంలో పంట పరిశీలన, విశ్లేషణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ విధానంలో ప్రధానంగా పంట తెగుళ్ళు, మిత్ర పురుగులు, నేల పరిస్థితి, వాతావరణ కారకాలను పర్యవేక్షించి, సరైన పంట నిర్వహణ నిర్ణయాలు తీసుకోవడానికి రైతులు ఉపయోగించే ఒక సమగ్ర విధానం అన్నారు. క్షేత్ర పరిశీలన పంట ఎదుగుదల, పురుగులు, తెగుళ్లను క్రమం తప్పకుండా గమనించడం రైతులు చెయ్యాలన్నారు. అలాగే తెగుళ్ల సంఖ్య, మిత్ర పురుగుల నిష్పత్తిని బట్టి పురుగుమందుల వాడకాన్ని నిర్ణయించాలన్నారు. ఈ విధానం వలన అనవసరమైన రసాయన మందుల వాడకం తగ్గి, ఖర్చు ఆదా అవుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో జి.రూప, విఎఎలు ప్రవీణ్, మణికంఠ, శ్రీను, రైతులు పాలచర్ల వీర్రాజు, సుమ్మల వీరకుమార్, గుణం శేషయ్య, దేశిన సత్తిబాజు, తదితర రైతులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan